Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS irspublications12@gmail.com

ఆదివారం, 18 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 70 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

విధులు బహిష్కరించి నిరసనలు.. ధర్నాలు
కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు

న్యూఢిల్లీ,ఆగస్ట్17(సూర్యవాస్తవం): కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని

మిగతా 2లో..




## పోలవరం కాలువ దస్త్రాల దహనం

కలకలం రేపుతున్న దుశ్చర్య

ధవళేశ్వరం,ఆగస్ట్17(సూర్యవాస్తవం): మదనపల్లె ఘటన మరచిపోక ముందే.. పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలు దగ్ధమవడం కలకలం సృష్టిస్తోంది. పోలవరం ఎడమ ప్రధాన కాల్వకు సంబంధించిన దస్త్రాలు దగ్ధమయ్యాయి. కార్యాలయంలోని అధికారులే కాల్చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూసేకరణకు సంబంధించి లబ్ధిదారులకు పరిహారం విషయంలో అక్రమాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలంలో సగం కాలిపోయిన దస్త్రాలను ధవళేశ్వరం పోలీసుల స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. కాల్చివేసిన దస్త్రాలను ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివజ్యోతి, డీఎస్పీ భవ్య కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అందజేసిన పరిహారానికి సంబంధించిన దస్త్రాలుగా ప్రాథమికంగా నిర్ధరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుమతి తీసుకోకుండానే శుక్రవారం రాత్రి దస్త్రాలను దగ్ధం చేసిన కార్యాలయ సిబ్బందిని అధికారుల బృందం విచారిస్తోంది.

## దొంగే దొంగ అన్నట్లుగా వైసిపి తీరు

పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు

నిధులను పక్కదారి పట్టించి ప్రాజెక్టును ముంచారు
అవినీతి బయటపడుతుందనే దస్త్రాల కాల్చివేత
మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం



న్యూఢిల్లీ,ఆగస్ట్17(సూర్యవాస్తవం): పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి పోలవరాన్ని గోదావరిలో ముంచేసిన వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు చూస్తుంటే దొంగే.. దొంగా దొంగా అని అరచినట్లు ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదల కోసం ఢిల్లీ వెళ్లిన మంత్రి నిమ్మల ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 2014-19 మధ్య గత టీడీపీ ప్రభుత్వం పోలవరానికి రూ.11,500 కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని,

మిగతా 2లో..

## లాజిస్టిక్‌హబ్‌గా.. ఆంధ్రప్రదేశ్

ఏపీలో 14 ఎయిర్ పోర్టుల అభివృద్ధికి చర్యలు

కుప్పం, దగదర్తి, సాగర్, తునిలో కొత్త ఎయిర్‌పోర్టులు

ఉడాన్ పథకం కింద కనెక్టివిటీ పెంచేందుకు కృషి

- దేశంలో విమానయాన రంగం అభివృద్ధికి చర్యలు
- విమానయాన అధికారులతో సిఎం చంద్రబాబు చర్చలు
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ,ఆగస్ట్17(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన సేవలపై పౌర విమానయాన శాఖ దృష్టిసారించింది. రాష్ట్రానికి మరిన్ని ఎయిర్ పోర్టులు తీసుకొస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు. మంత్రి తన కార్యాలయానికి చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఏపీలో విమానయాన రంగ అభివృద్ధి పై విమానయాన శాఖ అధికారులతో చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటలపాటు ఆ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో నూతన ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి అధికారులతో చర్చించారు. ఎయిర్ పోర్టుల అభివృద్ధి, హెలికాప్టర్, డ్రోన్ సేవలు, సి ప్లెయిన్, విమాన సేవల పెంపు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. విమానయాన రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై

మిగతా 3లో..



## స్వర్ణభారతి ట్రస్ట్ వార్షికోత్సవంలో ఉపరాష్ట్రపతి

వెంకయ్య సేవలను కొనియాడిన ధన్‌ఖడ్

నెల్లూరు,ఆగస్ట్17(సూర్యవాస్తవం): ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ నెల్లూరులో పర్యటించారు. శనివారం ఉదయం అక్షర విద్యాలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనస్వాగతం పలికారు. స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ..సంక్షేమ కార్యక్రమాల కోసం వెంకయ్యనాయుడు జీవితం అంకితం చేశారు. గ్రామీణ భారతంలో సేవకు ఆయన అంకితమయ్యారు. సమరయోధుల కలలు నేడు

మిగతా 2లో..

## వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా

వ్యక్తిగత కారణాలని వివరణ

ఏలూరు,ఆగస్ట్17(సూర్యవాస్తవం): మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని వైఎస్ జగన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేశారు. గతంలో పార్టీ పదవులకు మాత్రమే రాజీనామా చేసిన ఆళ్ల నాని.. ఇప్పుడు ఏకంగా పార్టీకే రిజైన్ చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆళ్ల నాని ప్రకటించారు.

మిగతా 2లో..

## ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి,ఆగస్ట్17(సూర్యవాస్తవం): ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 12 శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు 19 నుంచి 31వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా నిలివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయలు, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు, దేవాదాయ, అటవీ, రవాణా, పరిశ్రమలు, విద్యుత్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరోవైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు

మిగతా 2లో..

## సివిల్ అధికారుల పేరుతో డ్రామాలు

గతంలో అధికారులను వేధించన ఘనత జగన్‌దే

తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శలు

వైకాపాలో పరాకాష్టకు మద్యం అక్రమాలు: జివి

గుంటూరు,ఆగస్ట్17(సూర్యవాస్తవం): సివిల్ సర్వీస్ అధికారుల పేరిట వైకాపా, జగన్ డ్రామాలు ఆడుతున్నారని తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అణచివేసిందే జగన్ అని మండిపడ్డారు. నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం విషయంలో ఏం చేశారో గుర్తులేదా? అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీవీ ఐదేళ్లు పోస్టింగ్ కోసం పోరాడారని గుర్తుచేశారు. సివిల్స్ అధికారుల సర్వీస్ రిజిస్టర్లు జగన్ వద్దే పెట్టుకుని వేధించారని ఆరోపించారు. ఎంపీని లాకప్‌లో హింసించిన అధికారులపై చర్యలు తీసుకోకూడదా? అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో చేసిన తప్పులపై వారే

మిగతా 2లో..



## గుట్టుగా నగదు లావాదేవీలు

పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలపై ఐటి కన్ను

న్యూఢిల్లీ,ఆగస్ట్17(సూర్యవాస్తవం): రెండు లోలకు మించి నగదు లావాదేవీలపై ఐటిశాఖ కన్నేసింది. డిజిటల్ లావాదేవీలు అందుబాటులోకి వచ్చినా నగదు లావాదేవీలు మాత్రం కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద మొత్తంలో లావాదేవీలపై ఆంక్షలు ఉన్నా.. నిఘా కొరవడడంతో యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. తాజాగా ఈ విషయమై కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఐటీ శాఖకు కీలక ఆదేశాలు ఇచ్చింది. హోటళ్లు, లగ్జరీ బ్రాండ్ విక్రయాలు, హాస్పిటళ్లు, ఐవీఎఫ్ క్లినిక్స్ వద్ద 'పెద్ద' మొత్తంలో నగదు

మిగతా 2లో..

## 19న సూపర్ మూన్ దర్శనం

కేవలం అమెరికా వాసులకే అదృష్టం

న్యూఢిల్లీ,ఆగస్ట్17(సూర్యవాస్తవం): అరుదైన సూపర్ మూన్ 2024 ఆగస్టు 19న కనిపించబోతున్నది. సోమవారం ఈ సంపూర్ణ చంద్రగ్రహణం కనిపించనున్నది. అమెరికాలో సంపూర్ణ చంద్రగ్రహనాన్ని అనేక పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా సూపర్ మూన్, బ్లూమూన్, స్టర్జన్ మూన్ అని రకరకాలుగా పిలుస్తుంటారు.

మిగతా 2లో..

## తుంగభద్ర 19వ గేటు బిగింపుపూర్తి

యుద్ధప్రాతిపదికన పూర్తిచేసిన నిపుణులు

బృందాన్ని అభినందించిన మంత్రి నిమ్మల



కర్నూలు,ఆగస్ట్17(సూర్యవాస్తవం): తుంగభద్ర డ్యామ్ దగ్గర 19వ తాత్కాలిక గేటు బిగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండు, మూడవ ఎలిమెంట్‌లు ఇంజనీర్లు అమర్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... తుంగభద్ర డ్యామ్ కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ 60లీ4 మొదటి బిట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నిపుణుల శ్రమ ఫలించిందన్నారు. చరిత్రలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో స్టాప్ లాగ్ గేటును ఏర్పాటు చేసిన పక్రియ ఇది మొదటిసారన్నారు. గల్లంతైన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. పనులు చేపట్టిన 24 గంటలలోపే

మిగతా 2లో..

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

ఇదే విషయమై ఆళ్ల నాని మీడియాతో మాట్లాడారు.. గతంలో పార్టీ పదవులకు, ఇప్పుడు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అప్పుడు, ఇప్పుడూ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు.. ఏలూరులో వైసీపీ కార్యాలయాన్ని కూల్చివేసినట్లు నాని తెలిపారు. కార్యాలయ స్థలం లీజు ముగిసిందని.. దాంతో స్థలాన్ని యజమానికి అప్పగించామన్నారు. స్థల యజమాని అనుమతితోనే కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించామని చెప్పారు. ఆ తరువాతే పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూల్చివేశామని ఆళ్ల నాని చెప్పుకొచ్చారు.



## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశవ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడించింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు. ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని, కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో బాధితురాలికి తక్షణ న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు. సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో అమర్చిన కెమెరాల పూర్తి నివేదిక ఇవ్వాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం వైద్య సేవలను నిలిపివేస్తుంటారు. కానీ కోల్‌కతా ఘటనపై ప్రయివేట్ రక్షణ లేకపోవడం అన్యాయమని ఐఎంఏ నాయకులు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా పలు పట్టణాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేశారు. కోల్‌కతా ఘటనపై సీబీఐ విచారణను వేగవంతం చేసి




ఆసుపత్రుల వైద్యులు 24 గంటల పాటు ఓపీ సేవలను నిలిపివేశారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు తెలంగాణలో అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తోంది. కోల్‌కతా ఘటన అత్యంత హేయమని, బాధ్యులను ఇప్పటిరవకు గుర్తించకపోవడం, వైద్యులకు తగిన భద్రత, నిందితులందరినీ అరెస్ట్ చేయాలని వైద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఐఎంఏ పిలుపుతో శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ఓపీ సేవలను నిలిపి వేస్తున్నట్లు రాష్ట్రంలోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రులు ప్రకటించాయి. అపోలో, కిమ్స్, స్టార్, యశోద, రెయిన్‌బో, కిమ్స్-సన్‌షైన్ ఆసుపత్రులు సహా వివిధ ఆసుపత్రుల్లో 24 గంటలపాటు ఓపీ ఉండబోదని, ఎమర్జెన్సీ సేవలు అందిస్తామని వెల్లడించాయి.

## గుట్టుగా నగదు లావాదేవీలు

మొదటిపేజీ తరువాయి..

లావాదేవీలు జరుగుతున్నాయని, వాటిపై దృష్టి సారించాల్సి ఉందని సూచించింది. ఈ మేరకు వార్షిక ప్రణాళికను ఇటీవల విడుదల చేసింది. సాధారణంగా రూ.2 లక్షలకు పైబడి నగదు లావాదేవీలు జరిగితే ఆ వివరాలు ఆర్థిక సంస్థలకు నివేదించాల్సి ఉంటుంది. కానీ నిబంధనలు అతిక్రమించి పెద్ద మొత్తంలో లావాదేవీలు యథేచ్ఛగా జరుగుతున్నాయని ఐటీ శాఖకు సీబీడీటీ తెలిపింది. కొన్ని నగదు లావాదేవీలకు పాన్ కార్డు వివరాలు సేకరించాల్సి ఉన్నప్పటికీ.. అలాంటివి నమోదు కావడం లేదని, వాటిని వెరిఫై చేసే మెకానిజం కూడా లేదని పేర్కొంది. కాబట్టి పన్ను చెల్లింపుదారుల సమాచారంతో పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలను ధ్రువీకరించుకోవాల్సి ఉంటుందని, మోసపూరిత లావాదేవీలను గుర్తించాల్సి ఉంటుందని పేర్కొంది. ముఖ్యంగా బ్యాంకెట్ హాల్స్, లగ్జరీ బ్రాండ్ రిటైలర్స్, ఐవీఎఫ్ క్లినిక్స్, హాస్పిటళ్లు, డిజైనర్ క్లాతింగ్ స్టోర్లు, ఎన్ఆర్ఐ కోటా మెడికల్ కాలేజీ సీట్ల కొనుగోళ్లు వంటి చోట్ల నిబంధనలు పాటించక పోవడంతో పాటు పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీబీడీటీ పేర్కొంది. ఇలాంటి లావాదేవీల మూలాలను గుర్తించాల్సి ఉంటుందని తెలిపింది. 'ఇబ్బంది పెట్టని రీతి'లో కాల్ చేసి సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని ఐటీశాఖకు సూచించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్ను ఎగవేతకు సంబంధించి సుమారు 1100 తనిఖీలు నిర్వహించగా.. అందులో రూ.2500 కోట్లు పట్టుబడిందని ఓ సీనియర్ అధికారి పీటీఐకి తెలిపారు. అందులో రూ.1700 కోట్లు కేవలం నగదు రూపంలో పట్టుబడిందని పేర్కొన్నారు. నగదు లావాదేవీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. అలాగే, డేటా అనలిటిక్స్, డేటా మైనింగ్ ద్వారా 'కొత్త' పన్ను చెల్లింపుదారులను గుర్తించొచ్చని పేర్కొంది. గతేడాదితో కంటే ఈసారి పన్ను చెల్లింపుదారుల సంఖ్య కనీసం 10 శాతమైనా పెరగాలని లక్ష్యాన్ని నిర్దేశించింది.



## స్వర్ణభారతి ట్రస్ట్ వార్షికోత్సవంలో ఉపరాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి..

సాకారమవుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పారు, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా.శిరీష తదితర అధికారులు ప్రజాప్రతినిధులు భారత ఉప రాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికినవారిలోఉన్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## తుంగభద్ర 19వ గేటు బిగింపుపూర్తి

మొదటిపేజీ తరువాయి..

5 బ్లాక్‌ల్లో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అధికారులు విజయవంతంగా అమర్చారు. 4 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పుతో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అమర్చి వృథాగా పోతున్న నీటిని పూర్తిగా అడ్డుకున్నారు. తుంగభద్ర బోర్డు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఉమ్మడి కృషి ఫలితంగా డ్యామ్‌లోని నీటిని వృథాగా వెళ్లకుండా అడ్డుకున్నారు. డ్యాంల గేట్లు తయారీలో నైపుణ్యం ఉన్న సాగునీటి నిపుణులు కన్నయ్య నాయుడు ఈ బృందానికి నాయకత్వం వహించారు. తుంగభద్ర నుంచి గత నాలుగు రోజులుగా 45 టీఎంసీల నీరు కిందకు వృథాగా వెళ్లింది. మరింత నీరు దిగువకు పోకుండా యుద్ధప్రాతిపదికన రెండు ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవడంలో సఫలమయ్యారు. స్టాప్‌లాగ్ నిర్మాణ ఖర్చుల కోసం రూ. 5 కోట్ల నిధుల వినియోగానికి తుంగభద్ర పాలకమండలి అనుమతి ఇచ్చిందని అధికారులు తెలిపారు. మిగిలిన నాలుగు బిట్‌ల అమరిక పూర్తయితే 70 టీఎంసీల నీటిని సముద్రంపాలు కాకుండా కాపాడుకోగలుగుతామన్నారు. తుంగభద్ర గేటు మరమ్మతులను విజయవంతంగా పూర్తి చేసే నిపుణుల రిస్క్ టీంకు సారథ్యం వహించేలా అత్యంత నిపుణత కలిగిన కన్నమ నాయుడుకు బాధ్యతలు అప్పగించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుకు నిదర్శనమని మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. మూడు రోజుల క్రితమే తుంగభద్ర జలాశయంలో తుంగభద్ర జలాశయంలో గల్లంతైన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటుకు పనులు మొదలయ్యాయి. తుంగభద్ర 19వ నెంబర్ గేట్ వద్ద డ్యామ్ వద్ద అధికారులు పూజలు చేసి పనులను మొదలుపెట్టారు. కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో జలాశయ అధికారులు కొట్టుకుపోయిన గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటును అమర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈనెల 10న రాత్రి డ్యామ్ 19వ గేటును ఎత్తుతుండగా చైన్‌లింక్ తెగిపోవడమే ఇందుకు కారణం. ఆ గేటు వద్ద వరద ప్రవాహ ఉధృతి పెరిగి ప్రాజెక్టుకు మరింత ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకు మిగిలిన 32 గేట్లను 2 నుంచి 3 అడుగుల మేర ఎత్తి 1.10 లక్షల క్యూసెక్కుల మేర అధికారులు విడుదల చేశారు.



## దొంగే దొంగ అన్నట్లుగా వైసిపి తీరు

మొదటిపేజీ తరువాయి..

ఆ సమయంలో కేంద్రం రీయింబర్స్‌మెంట్ ద్వారా రూ.6వేల కోట్లు మాత్రమే ఇచ్చిందని మంత్రి వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ. 4,167కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, కానీ మా హయాంలో జరిగిన పనితో కలుపుకుని రీయింబర్స్‌మెంట్ కింద రూ.8,382కోట్లు వచ్చాయని గుర్తు చేశారు. అలా వచ్చిన పోలవరం నిధులను ప్రాజెక్టు కోసం ఖర్చుపెట్టకుండా దారి మళ్లించిన ఘటన వైసీపీదే అంటూ మంత్రి ఆగ్రహించారు. కేంద్రం నిధుల కోసం ఎదురు చూడకుండా రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు చేసిన చరిత్ర టీడీపీది అని చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు గైడ్ బండ్ కుంగిపోవడం సహా అంచనాలు పెంచి టెండర్లు పిలిచిన అంశాలన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నట్లు మంత్రి తెలిపారు. శాఖాపరంగా దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. వైసీపీ హయాంలో ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల 2020 భారీ వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నమాట వాస్తవం కాదా అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను మంత్రి నిమ్మల ప్రశ్నించారు. దీనిపై ఐఐటీ హైదరాబాద్ నిపుణులు ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా అంటూ ఆగ్రహించారు. 2014-19మధ్య ఉన్న ఏజెన్సీలను రద్దు చేయడం వల్లే కొత్త ఏజెన్సీ పనులు చేపట్టడానికి 13నెలల సమయం పట్టిందని మంత్రి చెప్పారు. వైసీపీ తీరు వల్ల ఆ 13నెలల సమయమంతా వృథా అయ్యిందని ధ్వజమెత్తారు. ఒకే పనిని రెండు ఏజెన్సీలతో చేయిస్తే ఎవరు బాధ్యత వహిస్తారంటూ పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) లేఖ రాయడం నిజం కాదా జగన్ అంటూ మంత్రి ధ్వజమెత్తారు. ఏజెన్సీలను మార్చడం సరికాదంటూ పీపీఏ మినట్స్‌లో నమోదు చేసిన విషయం నిజమా.. కాదా?. ఈ ప్రశ్నలన్నింటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ మంత్రి నిమ్మల సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన పాపాలకు సాక్ష్యాలు లేకుండా చేయాలని ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయం సహా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యాలయాల్లో ఫైళ్లు మాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి శాఖలోనూ ఫైళ్లు ధ్వంసం చేసే ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నారని ఆరోపించారు. దీనికి పుంగనూరులో ఆర్డీవో కార్యాలయంలో ఫైళ్లు దహనం చేసిన ఘటనే ఉదాహరణ అని చెప్పారు. తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగానే దస్త్రాల దహన కార్యక్రమం చేపట్టారని ధ్వజమెత్తారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు.

## రుణమాఫీ కాలేదంటూ పలుచోట్ల ఆందోళనలు

### రోడ్డెక్కి నిరసనలకు దిగిన అన్నదాతలు
### సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దహనం
### బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందన్న మంత్రి

హైదరాబాద్,ఆగస్ట్17 :

కాంగ్రెస్ సర్కార్ చేసిన రూ.2 లక్షల రుణమాఫీ తమకు కాలేదని రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామాల్లో రైతులు శనివారం నిరసనలు తెలిపారు. రుణమాఫీ జరగలేదని రోడ్లపై ముళ్ల కంచెలు వేసి నిరసనకు దిగారు. ఆదిలాబాద్ - జైనథ్ మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని, రుణమాఫీపై స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. వారికి బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మద్దతుగా నిలిచారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులపట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాతో జాతీయ రహదారిపై వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా.. రుణమాఫీ జరగలేదని ఖమ్మంలో కూడా నిరసనలు కొనసాగాయి. తమకు కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని పలువురు రైతులు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసనలకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇలాగే పులచోట్ల రుణమాఫీపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రుణాలు మాఫీ కాలేదంటూ అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. మూడో విడుతలోనూ తమకు బాంకు లోన్లు మాఫీ కాకపోవడంతో ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు పాడెకట్టి శవయాత్ర నిర్వహించారు. ఓ రైతు ముందు నడుస్తుండగా డప్పు చప్పుళ్లు, వాయిద్యాల మధ్య ముఖ్యమంత్రి పాడెను తలమడుగులో ఊరేగించారు. ఈ శవయాత్రలో సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు. ఇక పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయలేదంటూ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో రైతులు రోడ్డుపై బైఠాయించారు. తమ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా వేంపేట గ్రామంలో రుణమాఫీ జరగలేదని కెనరా బ్యాంక్ ముందు రైతుల ధర్నాకు దిగారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ ఎదుట రుణమాఫీ కానీ రైతులు భారీ ఆందోళన నిర్వహించారు. బ్యాంకు షెటర్ మూసి ధర్నాకు చేశారు. తమ రుణాలు మాఫీ చేయాలంటూ అధికారులతో రైతుల వాగ్వాదానికి దిగారు. దీంతో బ్యాంకు మేనేజర్ రైతులకు సర్దిచెప్పడంతో శాంతించారు. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణాలు మాఫీ కాలేదని.. వారంతా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. 100 శాతం రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కొన్ని కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాకపోయినా.. వారి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ రూ. 2 లక్షల రుణమాఫీ పేరుతో అబద్ధపు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. 'ఎల్లుండి నుంచి క్షేత్ర స్థాయికి వెళ్తాం. గ్రామ స్థాయి నుంచి రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరిస్తాం. ముఖ్యమంత్రి, మంత్రుల నియోజక వర్గాల మీద ప్రత్యేక దృష్టి పెడతాం. వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులకు, కలెక్టర్లకు అందజేస్తాం. ఆ తర్వాత సచివాలయంలో అధికారులకు ఇస్తాం. అయినా న్యాయం జరగకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతాం. రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం మాత్రమే రుణ మాఫీ జరిగింది. ఇంకా 60శాతం మంది రైతులకు కాలేదు. వారంతా వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు' అని కేటీఆర్ పేర్కొన్నారు.



## సివిల్ అధికారుల పేరుతో డ్రామాలు

మొదటిపేజీ తరువాయి..

సిగ్గుతో తల దించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం తమ ప్రభుత్వ నిర్ణయమని ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఇదిలావుంటే మద్యం అక్రమాలకు జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదని తెదేపా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. కల్తీ, నాసిరకం మద్యంతో 30 వేల మందికిపైగా ప్రాణాలు తీశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మద్యం విధానాన్ని సంస్కరించాలని చూస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో రూ.1.24 లక్షల కోట్ల మద్యాన్ని నగదు రూపంలో అమ్మారన్నారు. డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని ప్రజల గొంతులో విషం పోశారని మండిపడ్డారు. జగన్, విజయసాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, మిథున్‌రెడ్డి పాపాలు అన్నీఇన్నీ కావని పేర్కొన్నారు. దిల్లీ, ఛత్తీస్‌గఢ్ కుంభకోణాలు చిన్నబోయేలా వైకాపా హయాంలో మద్యం అక్రమాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్పీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నికలలో వైసీపీ కాళ్లు, కీళ్లు విరగ్గొట్టి మూల కూర్చోబెట్టినా జగన్‌లో ఇంకా బుద్ధి రాలేదంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ రాక్షస మద్యం విధానం సంస్కరించాలని చూస్తుంటే తప్పుడు ప్రచారామా అంటూ విరుచుకుపడ్డారు. జగన్ కల్తీ, నాసిరకం మద్యంతో 30 వేల మందికి పైగా ప్రజల ప్రాణాలు తీశారన్నారు. అయిదేళ్లలో రూ.1.24లక్షల కోట్ల మద్యాన్ని జగన్ నగదు రూపంలోనే అమ్మారన్నారు. రాష్ట్రంలోని డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని ప్రజల గొంతుల్లో విషం పోశారని మండిపడ్డారు. జగన్, విజయసాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, మిథున్‌రెడ్డి పాపాలు అన్నీఇన్నీ కావన్నారు. ఢిల్లీ, ఛత్తీస్‌గడ్ కుంభకోణాలు చిన్నబోయేలా వైసీపీ హయంలో మద్యం అక్రమాలు జరిగాయన్నారు. మద్యం విధానంలో మార్పులతో కూసాలు కదులుతాయానే జే-గ్యాంగ్‌లో కలకలం చెలరేగుతోందన్నారు. చిప్పకూడు తినడం అర్థమై కావాలని కూటమి ప్రభుత్వంపై సాక్షిలో తప్పుడు కథనాలు రాస్తున్నారంటూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 19న సూపర్ మూన్ దర్శనం

మొదటిపేజీ తరువాయి..

'సూపర్' అనేది చంద్రుడి భ్రమణాన్ని సూచిస్తుంది. ఈ నెలలో చంద్రుడు భూమికి కాస్త దగ్గరగా రాబోతున్నాడు. అప్పుడు కాస్త పెద్దగా, ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. భారీ ఖగోళ విశేషం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారందరికీ ఇదో శుభవార్త. ఇంతకు ముందు నివేదించినట్లుగా, ఈ సంవత్సరం మనం వరుసగా నాలుగు సూపర్‌మూన్‌లను చూస్తాము. నాలుగింటిలో మొదటిది ఆగస్టు 19న సోమవారం మధ్యాహ్నం 2:26 ఖఓ ఇఆఃకి (సుమారు 12:00 ంఓ ఎఃు) కనిపించనున్నది. నాసా ప్రకారం, చంద్రుడు భూమికి 90 శాతం దగ్గరగా ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. సూపర్‌మూన్ అనే పదాన్ని ఖగోళ శాస్త్రవేత్త రిచర్డ్ నోల్లే 1979లో ఉపయోగించారు. ఫుల్ సూపర్‌మూన్‌లు సంవత్సరంలో ప్రకాశవంతమైన , అతిపెద్ద పౌర్ణమిగా ప్రసిద్ధి చెందాయి. ఇది సాధారణ చంద్రుని కంటే 30 శాతం ప్రకాశవంతంగా , 14 శాతం పెద్దదిగా కనిపిస్తుంది. పరిమాణం , ప్రకాశం గణనీయంగా ఎక్కువగా కనిపించినప్పటికీ, దృగ్విషయం సమయంలో వ్యత్యాసాన్ని చెప్పడం చాలా కష్టం.



## రుణమాఫీపై విపక్షాల రాజకీయం

నల్గొండ,ఆగస్ట్17 ): రూ.2 లక్షల లోపు రుణమాఫీపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. చాలా మంది లబ్దిదారులకు రుణమాఫీ అందలేదని విపక్షనేతలు విమర్శిస్తుండగా.. అర్హులందరికీ న్యాయం చేస్తామని సర్కార్ భరోసా ఇస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని, రూ.2 లక్షలకు పైబడిన వారికి సైతం రుణమాఫీ చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఇంకా ఏమైనా సాంకేతిక సమస్యలుంటే బ్యాంకు, వ్యవసాయశాఖ కార్యాలయాల వద్ద నియమించిన నోడల్ అధికారులను సంప్రదించాలని సూచించారు. నల్గొండలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 22,37,848 మంది రుణ ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు చెప్పారు. ' రుణమాఫీకి మొత్తం రూ.17,933.19 కోట్ల నిధులు విడుదల చేశాం. ఏదైనా కారణంతో రుణమాఫీ జరగకపోతే వివరాలు సేకరిస్తాం. వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు చెప్పాం. రైతుల సంక్షేమానికి ఇప్పటికే రూ.26,140.13 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బకాయిలన్నీ చెల్లించాం.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

### తెలుగు విద్యార్థి మృతి

హైదరాబాద్,ఆగస్ట్17 : మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన ఓ విద్యార్థి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం చనిపోయాడు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు భారత ఎంబసీ అధికారులను తల్లిదండ్రులు కోరుతున్నారు. మౌలాలీలోని కెపిహెచ్‌బి కాలనీలో కొత్తూరు సత్యనారాయణ నివసిస్తున్నారు. సత్యనారాయణ తన కుమారుడు రంజిత్‌ను ఉన్నత చదువుల కోసం అమెరికాకు పంపాడు. రంజిత తన స్నేహితుడు విజయ్‌తో కలిసి అట్లాంటాలో ఉంటున్నారు. అగస్టు 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో రంజిత్ మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకురావాలని అట్లాంటాలో ఉన్న భారత ఎంబసీ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రంజిత్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సహాయ సహకారాలు అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు కొత్తూరు సత్యనారాయణ కన్నీంటితో వేడుకుంటున్నాడు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర యంత్రాంగాలు స్పందించి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

## ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం పేర్కొంది. ఈ నెలాఖరు లోగా ఈ పక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

# సంపాదకీయం

## హత్యాచారాల కట్టడికి కఠిన చట్టాలే మేలు !

ఓ మహిళా డాక్టర్ ప్రాణాలను కొందరు దుండగులు హరించారు. మామూలుగా ఆమె ప్రాణాలు పోలేదు. కొందరు మృగాళ్లు ఆమెపై అత్యాచారం చేసి చంపారు. కోల్‌కతా ఘటన ఇప్పుడు దేశంలో సంచలనం కలిగిస్తున్నా..పాలకుల్లో మాత్రం చలనం కలిగించడం లేదు. వారి బుర్రల్లో ఆలోచనలు రావడం లేదు. మహిళలపై అఘాయిత్యాలు జరక్కుండా చూడాల్సిన బాధ్యత పాలకులదే. అత్యాచార ఘటనలో శీఘ్రంగా విచారణ చేయించి..దోషులకు ఉరిశిక్ష పడితే తప్ప అకృత్యాలు ఆగేలా లేవు. అదికూడా గల్ఫ్ దేశాల్లో లాగా బహిరంగ ఉరి విధించడమే దీనికి పరిష్కారంగా తోస్తున్నది. మహిళలను పూజించే భారత్‌లో ఇటీవల వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఉన్నావ్ లాంటి ఘటనలు ఇంకా మరచిపోలేదు. దోషులకు శిక్షలు పడవన్న ధైర్యం మృగాళలో నాటుకుపోయింది. ఈ క్రమంలో వరుసగా ఉరిశిక్షలు పడితే తప్ప మార్పు రాదేమో. ఓ మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్ర రాజధానిలో ఈ ఘోరం జరిగింది. మమతా బెనర్జీ రాజ్యంలో అకృత్యాలకు కొదవలేదు. గతంలో ఆమె మంత్రి ఒకరు అనేక అకృత్యాలకు పాల్పడిన ఘటనలు చూశాం. బెంగాల్లో శాంతిభద్రలు మృగ్యం అయ్యాయి. అక్కడ ఎవరికీ రక్షణ లేదని తరచూ ఘటనలు చూస్తుంటే అర్థం చేసుకోవచ్చు. పక్కనున్న బంగ్లాదేశ్ నుంచి దుండగులు వచ్చి చేరుతున్నా పట్టించుకోకుండా... వారిని తన ఓటు బ్యాంక్‌గా మార్చు కుంటున్న తీరు కూడా ఆందోళనకు గురిచేస్తోంది. రామకృష్ణ పరమహంస,స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహోన్నతులకు జన్మనిచ్చిన నేల ఇవాళ దారుణ అకృత్యాలకు నిలయంగా మారిడం దారుణం కాక మరోటి కాదు. కోల్‌కతాలోని ఓ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై కొందరు దుర్మార్గులు అత్యాచారానికి పాల్పడి, ఆపై ఆమెను హత్య చేసిన సంఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అదే సమయంలో ఈ సంఘటన ఆస్పత్రులు, వైద్యకళాశాలల్లో సిబ్బంది ఎంత అభద్రతాభావ పరిస్థితుల మధ్య పనిచేస్తున్నారో కళ్లకు కడుతోంది. రాత్రివేళ విధులు నిర్వహిస్తున్న యువ మహిళా డాక్టర్ పై ఓ సివిక్ అటెండెంట్ పాశవికంగా అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఘటనపై దేశవ్యాప్తంగా వివిధ ఆస్పత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది నిరసనలకు దిగడంతో అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కతాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం సమస్య తీవ్రతను గుర్తించాలి. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అత్యాచారం జరిగిన తీరు, నిందితుడి ఉన్మాద వైఖరి దృష్ట్యా ఈ ఉదంతం దేశమంతటినీ కదిలించి, కంటనీరు పెట్టించింది. ఉధృత స్థాయిలో నిరసనలు పెల్లుబకడానికి ఇదే కారణం. నిందితుడిని కఠినంగా శిక్షించడం అంటే ఉరి తీయాలి. బహిరంగ ఉరిని అమలు చేయాలి. అప్పుడే మృగాళ్లలో మార్పు రావచ్చు. అలాగే ఆస్పత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలకు రూపకల్పన చేయాలి. కేసును సిబిఐకి అప్పగించాలని డాక్టర్లు కోరుతున్నారు. ఇలాంటి ఉదంతం యాభై ఏళ్ళ క్రితం ముంబయిలోని కెఇఎం ఆస్పత్రిలో జరిగిన ఓ అత్యాచార సంఘటనను తలపిస్తోంది. అరుణా షాన్‌బాగ్ అనే నర్సుపై అదే ఆస్పత్రిలో పని చేసే వార్డుబాయ్ అత్యాచారం చేసి, చంపబోయాడు. ఆమె కోమాలోకి వెళ్లిపోయి, 42 ఏళ్లపాటు అదే స్థితిలో ఉండి కన్నుమూసింది. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట పడలేదనడానికి కోల్‌కతా ఉదంతమే తాజా నిదర్శనం.ఆస్పత్రులపైనా, వాటిలో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బందిపైనా దాడులు జరగడం ఇటీవలికాలంలో పరిపాటిగా మారింది. సాధారణంగా ఆస్పత్రులలో నర్సులపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల వంటివి ఎక్కువగా చోటుచేసుకుంటూ ఉంటాయి. ఇటు వైద్యులకు, అటు రోగులకు మధ్య అనుసంధానకర్తలుగా ఉంటూ, రోగిని అనుక్షణం కనిపెట్టుకుని ఉండే నర్సులపై రోగులు, వారి బంధువులు అకృత్యాలకు, అఘాయిత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు తరచూ వెలుగుచూస్తూ ఉంటాయి. మరికొన్ని సందర్భాల్లో నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళారోగులపై ఆస్పత్రి సిబ్బంది అత్యాచారాలకు పాల్పడటం లాంటి ఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. గత నెలలో గురుగ్రామ్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన విదేశీ మహిళపై అదే ఆస్పత్రిలో పనిచేసే అటెండెంట్ అత్యాచారానికి పాల్పడ్డాడు.ఇక బీహార్ లోని చంపారన్ జిల్లాలో ఓ నర్సుపై డాక్టర్, ఇతర సిబ్బంది సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారు. ఆస్పత్రులలో జరుగుతున్న ఘోరాలకు ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమే. ప్రస్తు చట్టాల వల్ల అంతగా ప్రయోజనం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వమే పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలంటూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. చట్టాల రూపకల్పన జరిగినప్పటికీ, పని ప్రదేశాలలో భద్రతా ఏర్పాట్లు కల్పించవలసిన బాధ్యత నుంచి ఆస్పత్రులు, వైద్య కళాశాలల యాజమాన్యాలు తప్పించుకోలేవు. మహిళా సిబ్బంది పనిచేసే చోట, మహిళా వార్డులపైనా నిరంతర నిఘా ఉంచడం అవసరం. ప్రైవేటు ఆస్పత్రులతో పోలిస్తే, భద్రతా ఏర్పాట్లు అంతంతమాత్రంగా ఉండే ప్రభుత్వాసుపత్రుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. కోల్‌కతా ఉదంతం నేపథ్యంలో ఇలాంటి సంఘటన ఇకపై మరొకటి చోటు చేసుకోకుండా కేంద్రప్రభుత్వం కఠినమైన చట్టాలకి రూపకల్పన చేసి శిక్షలు త్వరగా జరిగేలా చర్యలకు దిగాల్సిన అవసరం ఉంది. వైద్యులు సురక్షితంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని గుర్తించాలి. మరో వైపు కోల్‌కతా ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. అటు తెలుగు రాష్ట్రాల్లోనూ నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్లు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన నేర చట్టాల్లో ఇందుకు అవకాశం ఉందా లేదా అన్నది విశ్లేషించాలి. కొత్త నేర చట్టాల్లో చెప్పుకోదగ్గ మార్పులు లేకపోలేదు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించి ఎన్నో చర్యల్ని చేపట్టారు. ఫోరెన్సిక్ సైన్స్‌కు ప్రాధాన్యత నిచ్చారు. అయితే. మహిళలపై జరిగిన నేరాలను పరిష్కరించడానికి జాతీయ స్థాయిలో ఏజెన్సీని ఏర్పాటు చేయాలని ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీవాసుదేవ్ అన్నారు. కోల్‌కతా అత్యాచారం–హత్య సంఘటన తర్వాత సద్గురు తన స్వరాన్ని పెంచారు. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని సద్గురు కోరారు. కోల్‌కతాలో ఒక వైద్యురాలిపై జరిగిన ఘోరమైన అత్యాచార ఘటన నేపథ్యంలో మహిళలపై నేరాలను పరిష్కరించడానికి అంకితమైన జాతీయ ఏజెన్సీని స్థాపించాలని సద్గురు పిలుపునిచ్చారు.ఇలాంటి సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని కఠినమైన శిక్షలకు ఇప్పుడే కేంద్రం ఉపక్రమించాలి.

## రాహుల్ ప్రధాని కావడం తథ్యం

సూర్యాపేట,ఆగస్ట్17 : 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు.



# లాజిస్టిక్‌హబ్‌గా.. ఆంధ్రప్రదేశ్

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగానికి సంబంధించి కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఏపీలో 14 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం చంద్రబాబు. కృతజ్ఞతలు తెలియజేస్తూ నా కార్యాలయానికి ఆహ్వానించా. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏడు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు జరుగు తున్నాయి. విశాఖపట్టణం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడప విమానాశ్రయాల్లో రాకపోకలు సాగుతున్నాయి. టెర్మినల్ భవనాల విషయంలో అవసరాల మేర ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చించాం. కొత్త విమానాశ్రయాల ఏర్పాటు గురించి మాట్లాడాను. రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే విమానయాన శాఖ తరపు నుంచి వెంటనే చర్యలు చేపడతాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. కుప్పం, దగదర్తి (నెల్లూరు), నాగార్జున సాగర్, తునిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు ఉన్నాయి. తాడేపల్లిగూడెంలో ఉన్న ఎయిర్ స్ట్రిప్ డెవలప్ చేసే అంశం గురించి ఆలోచన చేస్తాం. సీఎం చంద్రబాబు నుంచి వచ్చిన ప్రతిపాదనలకు మా శాఖ నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుంది. పుట్టపర్తిలో ఉన్న ప్రైవేటు విమానాశ్రయాన్ని పబ్లిక్ విమానాశ్రయంగా మార్చే అంశం గురించి చర్చించాం. తూర్పు తీర ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా మార్చాలన్నది చంద్రబాబు నాయుడు విజన్. అందుకు విమానాశ్రయాల పాత్ర ప్రధానంగా ఉంటుంది. 30 ఏళ్ల తర్వాత ఏర్పడబోయే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే ఆలోచన చేశాం. ఒక్కో విమానాశ్రయానికి వందల ఎకరాల భూమి కావాలి. భవిష్యత్తులో భూములు లభ్యత తక్కువగా ఉంటుంది. భవిష్యత్తు అవసరాల మేరకు కొత్త విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. చిన్న విమానాశ్రయాల కనెక్టివిటీ పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వంలో ఉడాన్ పథకం ఉంది. ఆ పథకం ఉపయోగించుకుని రాష్ట్రంలో విమానాశ్రయాల కనెక్టివిటీని మరింత పెంచాలని చూస్తున్నాం. సి–ప్లేన్ పాలసీ ప్రకారం ప్రకాశం బ్యారేజ్ బ్యాక్ వాటర్‌లో వాటర్ ఏరో డ్రోమ్ ఏర్పాటు గురించి చర్చించాం. నాగార్జునసాగర్, కోస్తా తీరంలో చాలా చోట్ల సీ ప్లేన్ సామర్థ్యాన్ని పెంపొందిస్తాం. ప్రతి జిల్లాకు ఒక హెలిపోర్టు ఏర్పాటు చేసి పర్యాటకం, మెడికల్ ఎమర్జెన్సీ సందర్భాల్లో ఆ సేవలు వినియోగించుకునేలా ప్రతిపాదనలు ఉన్నాయి అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు. అలాగే 'విమానయాన రంగానికి సంబంధించి మౌలిక వసతుల ప్రాజెక్టులను రెండేళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి ప్రాజెక్టుకు డెడ్ లైన్ విధించుకొని ఆ ప్రకారం ముందుకెళ్తున్నాం. డ్రోన్లు నా శాఖ పరిధిలోని అంశం. వీటిని వివిధ రంగాల్లో ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించాం. ఏపీలో 3 వారాల్లో డ్రోన్లపై ఒక ప్రత్యేక ఈవెంట్ ఏర్పాటు నిర్వహిస్తాం. తయారీదారులను రాష్ట్రానికి పిలిపించి దేశ స్థాయిలో మెగా ఈవెంట్ నిర్వహిస్తాం. వ్యవసాయం సహా ప్రజాసేవలో డ్రోన్లను విరివిగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రాష్ట్రం గురించి ఆలోచిస్తూనే జాతీయస్థాయిలో విమానయాన రంగాన్ని ఎలా వృద్ధి చేయాలనే అంశంపై చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు. దేశాభివృద్ధిలో విమానయాన రంగం ఎంత కీలక పాత్ర పోషిస్తుందో తెలుపుతూ చంద్రబాబు విజన్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్‌లో శంకుస్థాపన చేశారు. కార్గో సదుపాయాలను దేశంలో మరింత పెంపొందించడం గురించి కూడా చర్చించాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి విమానాశ్రయంలో ప్యాసెంజర్ సదుపాయంతోపాటు కార్గో, ఎమ్మార్వో సదుపాయాలను నెలకొల్పే ప్రతిపాదనలను చంద్రబాబు చేశారు. చంద్రబాబు ఇచ్చిన ప్రతిపాదనలపై మరింత లోతుగా అధ్యయనం చేసి మా శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందజేస్తాం. నరేంద్ర మోదీ హయాంలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగింది. 74 నుంచి 150కి పైగా ఎయిర్ పోర్టులను నెలకొల్పాం. ఆంధ్రప్రదేశ్ మాదిరిగా దేశంలో ఇతర రాష్ట్రాలు కూడా 'ప్రో యాక్టివ్ గా' ముందుకు వస్తే బాగుంటుంది. అన్ని విమానయాల సంస్థలను సంప్రదించి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ నగరాలకు కనెక్టివిటీ పెంచుతాం. విజయవాడ విమానాశ్రయానికి ముంబై నుంచి రెండు, ఢిల్లీ నుంచి ఒకటి, బెంగళూరు నుంచి ఒకటి, విశాఖపట్నం నుంచి ఒక సర్వీసులను త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం భూమి సేకరించి ఇస్తే కేంద్ర ప్రభుత్వమే ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపడుతుంది. దాంతో రాష్ట్రంపై ఆర్థిక భారం పడదు.

ఆ ప్రతిపాదనలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, ముందుకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారిస్తాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఏపీలోని ఏడు విమానాశ్రయాలను 14కు విస్తరించాలనేదే తన లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ, కడప విమానాశ్రయాల్లో టెర్మినల్ సామర్థ్యం పెంపు పనులపై సీఎం చంద్రబాబుతో సమీక్ష చేసినట్లు తెలిపారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారని తెలిపారు. విమానాశ్రయాల్లో మౌలికసదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొత్త ప్రాంతాల్లో భూమి, సాంకేతిక అంశాలు పరిశీలిస్తామన్నారు. పుట్టపర్తి విమానాశ్రయాన్ని ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు సీఎంతో చర్చించినట్టు తెలిపారు. ప్రైవేటు విమానాశ్రయ నిర్వాహకులతో చర్చించాల్సి ఉందన్నారు. పౌరవిమానయాన సంస్థగా మారిస్తే సాధారణ కార్యకలాపాలు సాగించవచ్చన్నారు. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది చంద్రబాబు ఆలోచన అని, లాజిస్టిక్ హబ్‌గా చేయడంలో విమానాశ్రయాల పాత్ర కీలకమన్నారు.

## కాంగ్రెస్‌వన్నీ డైవర్ట్ పాలిటిక్స్

కేటీఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం
అత్యాచారాలపై మహిళామంత్రుల స్పందన ఏదీ
ఘాటుగా స్పందించిన బిఆర్ఎస్ మహిళా నేతలు

హైదరాబాద్,ఆగస్ట్17 : అటెన్షన్ డైవర్ట్ పాలిటిక్స్ నడుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ మహిళా నేతలు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరిష్ రావులు టార్గెట్‌గా కాంగ్రెస్ చేస్తున్న కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవిలు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. తొలుత సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పొరపాటున మాట్లాడానని హుందాగా మహిళలకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. కేటీఆర్ సంస్కారం గురించి కేసీఆర్‌పై మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని.. కేసీఆర్ నేర్పించిన సంస్కారం ఏంటో కేటీఆర్ చెప్పిన క్షమాపణతో అర్థం అవుతోందని సబిత కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలపై మహిళా మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారామె. షాద్‌నగర్ ఘటనపై మహిళా కమిషన్ ఎందుకు స్పందించడం లేదని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీలో తమపై ముఖ్యమంత్రి చేసిన కామెంట్స్‌పై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. పొరపాటున మాట్లాడానని ముఖ్యమంత్రి కనీసం మాటనైనా చెప్పకుండా రాక్షసానందం పొందారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సంస్కారవంతులు ఎవరో.. సంస్కారం హీనులు ఎవరో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. సీతక్క మీద సోషల్ మీడియా ట్రోల్స్‌పై స్పందించిన సీఎం.. తమపై చేసిన కామెంట్స్‌పై ఎందుకు స్పందించలేదని సబిత ప్రశ్నించారు. కేటీఆర్‌పై మాటల దాడి.. హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామన్నారు సునీతా లక్ష్మారెడ్డి. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇద్దరూ నిలదీసినందుకే వారిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. మహిళల విషయంలో కేటీఆర్ మాట దొర్లడంతో సారీ కూడా చెప్పారన్నారు. రాజకీయ లబ్ది కోసం మహిళా మంత్రులు, కాంగ్రెస్ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డితో సీతక్కకు సారీ చెప్పించామని గుర్తు చేశారు. కానీ, అదే అసెంబ్లలో తమను అవమానించిన సీఎం కనీసం క్షమాపణ చెప్పలేదని విమర్శించారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. హరీష్ సవాల్‌తోనే రైతులకు రుణమాఫీ చేశారన్నారు. పూర్తి రుణమాఫీ చేయకుండానే చేశామని చెబుతున్నారని దుయ్యబట్టారు. మహిళా కమిషన్ సుమోటోగా తీసుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. మహిళా భద్రత, షీ టీమ్స్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ముందుగా మహిళల రక్షణపై శ్రద్ధ పెట్టండని ప్రభుత్వాని హితవు చెప్పారు సునితీ లక్ష్మారెడ్డి.కాంగ్రెస్ నేతలు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ వాణి దేవి విమర్శించారు. మహిళ విషయంలో కేటీఆర్ పొరపాటుగా కామెంట్స్ చేశారని.. ఆ వెంటనే క్షమాపణలు కూడా చెప్పారని గుర్తు చేశారు. ఏ మన్గి÷నా తప్పులు చేస్తారని.. దొర్లిన తప్పులకు హుందాగా కేటీఆర్ క్షమాపణలు చెప్పారన్నారు. చిన్న విషయాలను పెద్దగా చేయొద్దని కాంగ్రెస్ నేతలకు వాణి దేవి హితవు చెప్పారు. హరీష్ రావు ఇంటిమీద దాడి చేయడం ఏంటి? అని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. చిల్లర రాజకీయాలు మాని.. విద్యారంగ సమస్యలు పట్టించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

హైదరాబాద్,ఆగస్ట్17 : సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకు అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించు కోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఎ÷–లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ఎ÷–లాంట్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు.

## హరీష్ క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దాడి

**ప్రతిగా నల్లబ్యాడ్జీలతో బిఆర్ఎస్ నిరసనలు**
**దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే హరీష్**
**17వేల కోట్లతో రుణమాఫీ పూర్తిఅవుతుందా?**
**రుణమాఫీకి ఎగనామం పెట్టి ఎదురుదాడి చేస్తారా?**
**సిఎం రేవంత్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ విమర్శలు**
**రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
**రుణమాఫీపై తప్పడులెక్కలతో బురిడీ**
**గ్రామాల్లో రైతులు తిరగబడుతున్నా చలనం లేదు**
**ఏ గ్రామానికైనా వెళ్లి చర్చించడానికి నేను సిద్దం**
**పూర్తిస్థాయిలో రుణమాఫీచేసి రాజీనామా గురించి అడగాలి**
**ఎదురుదాడితో నిజాలు దాచలేరని ఘాటు విమర్శలు**

సిద్దిపేట,ఆగస్ట్17 :
సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. సిద్దిపేట పట్టణంలో నల్ల కండువాలు కప్పుకుని నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా క్యాంప్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో హరీశ్‌రావు రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను చించివేశారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలో పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. మరోవైపు హరీశ్ రావుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కాగా, ఇరుపక్షాల పోటాపోటీ ప్రదర్శణలతో సిద్దిపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేతలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ÷ర్ అయ్యారు. కాంగ్రెస్ గూండాలు తమ కార్యకర్తలపై దాడులకు తెగపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి సిద్దిపేటలో జరిగిన ఘటనపై స్పందించిన హరీష్ రావు.. కాంగ్రెస్ నేతల తీరును తీవ్రంగా ఖండించారు. సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి కాంగ్రెస్ గూండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టారని హరీష్ రావు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం మరింత శోచనీయం అని విమర్శించారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే.. ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయబ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనం అని విమర్శించారు. ఈ ఘటనపై రాష్ట్ర డీజీపీ వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో అర్ధరాత్ర ఫ్లెక్సీ వార్ జరిగింది. అర్ధరాత్రి హైడ్రామా నడిచింది. మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిద్ధిపేటలో ఫ్లెక్సీలు వెలిశాయి. 'రూ. 2 లక్షల రుణమాఫీ అయింది. నీ రాజీనామా ఎటు పాయె.. అబద్దాల హరీశ్ రావు' అంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ పేరిట పట్టణంలో ఫ్లెక్సీ బ్యానర్లు వెలిశాయి. ఈ ఫ్లెక్సీలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఫ్లెక్సీలను తొలగించాలని బీజేఆర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. దీంతో జేఆర్ చౌరస్తాలో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. మరోవైపు.. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆందోళనకు దిగాయి. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆందోళనలతో సిద్ధిపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులు సైతం భారీగా మోహరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. 'పాక్షికంగా చేసిన.. తప్పైంది అని క్షమాపణ చెప్పు. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన నిన్ను బీఆర్ఎస్ వదిలి పెట్టదు. కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారు. బ్జడెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు.రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. సీఎం నీది నోరా? మోరా? రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. ఇంకా సిగ్గులేకుండా రుణ మాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నరని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా.. ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్.. సంపూర్ణ రుణమాఫీ అయిందో? లేదో? రైతులనే అడుగుదాం? నీ చరిత్ర ఏందో నా చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు. మాట తప్పే చరిత్ర నీది? కొడంగల్‌లో ఓడితే రాజీనామా చేస్తా అని చెప్పి మాట తప్పింది నువ్వు తెలంగాణ కోసం మాట మీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర నాది. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన.. కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసం. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయండి రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట పెట్టాలిరేవంత్ పరిపాలనలో ఎ÷–లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్.. రుణమాఫీ చేయనందుకు రాజీనామా చేయాల్సింది నువ్వే.. సిగ్గులేకుండా నన్ను రాజీనామా చేయమంటున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల మీద ఒట్టేసి చెప్పారని.. చివరకు దేవుళ్ళను కూడా మోసం చేశారన్నారు. ఆ పాపం ఊరికే పోదన్నారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని తానే ఆ దేవుళ్ళ వద్దకు వెళతానన్నారు. పాపాత్ముని క్షమించు, మా ప్రజలను హానీ చేయొద్దని దేవుళ్ల వద్దకు వెళ్లి మొక్కుకుంటా. సీఎం నన్ను బాడి షేమింగ్ చేస్తున్నారు. అది విజ్ఞతేనా?.. ప్రశ్నించే వాళ్లు చావాలని కోరుకుంటున్నారు. రేపు చంపడానికి కూడా వెనకాడరని అనుమానం ఉంది. అయినా మేం భయపడడం. నన్ను ప్రశ్నించే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదు. నువ్వు తప్పు చేసి మమ్మల్ని ప్రశ్నిస్తున్నావ్. త్వరలోనే రైతుల పక్షాన బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుంది అని వెల్లడించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేయలేదని నేను ప్రశ్నించా. ఆగస్టు15లోపు చేస్తానని మరో తేదీ చెప్పునవ్. ఆగస్టు 15వరకు కూడా పూర్తి చేయలేదు. భౌతిక దాడులకు పురిగొల్పుతున్నారు. కాంగ్రెస్ గుండాలతో నా క్యాంప్ ఆఫీసుపై దాడి చేయించారు. ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా? మేము అధికారంలో ఉన్నపుడు దాడులు చేస్తే ఉండేవారా అంటూ హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్ రెడ్డి తొండి చేయడంలో తోపు.. బూతులు తిట్టడంలో టాప్ అని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ రెండు విషయాల్లో ఆయన్ను కొట్టేవాడు లేరని విమర్శించారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు భేషరతుగా రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రుణమాఫీ కాలేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని.. రైతులు ధర్నా చేస్తున్నారని.. ప్రధాన ప్రతిపక్షంగా తాము సాక్ష్యాలతో చెబుతున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇంత జరుగుతున్నా కళ్లు, చెవులు, నోరులేనట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో చూస్తే హాస్టళ్లలో ఎలుకలు కొరుకుతున్నాయి.. డెంగ్యూ, మలేరియాతో ఆస్పత్రుల్లో మంచాలు దొరకట్లేవు.. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకెక్కిందని అన్నారు. చోర్ ఉల్టా కొత్వాల్‌కే డాంటే అన్నట్టుగా తానే రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు.

## వెండి బిళ్ళ వేలంపాట డబ్బులను అందించిన ఆళ్లగడ్డ సత్య రంగస్వామి కుమారుడు రాఘవేంద్ర



పత్తికొండ (సూర్య వాస్తవం)

పత్తికొండ పట్టణంలో గత సంవత్సరం బుల్స్ అండ్ ఈగల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిమర్జనం రోజు జరిగిన వేలం పాటలో వెండి బిళ్ళను గెలుచుకున్నటువంటి ఆళ్లగడ్డ సత్యరంగ స్వామి కుమారుడు ఆర్లగడ్డ రాఘవేంద్ర శుక్రవారం నాడు 30 వేల రూపాయలను యూత్ సభ్యులకు అందించారు. అందుకు యూత్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆళ్లగడ్డ రాఘవేంద్ర కుటుంబానికి ఆ ఘన నాయకుడు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

## కార్మికవ్యతిరేక చట్టాలపై పోరాటం: ఎఐటియుసి

కోడుమూరు (సూర్య వాస్తవం):

కార్మికవ్యతిరేక చట్టాలపై పోరాడాలని ఎఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి మున్నెప్ప పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1,2,3 తేదీలలో వైజాగ్ లో జరుగుతున్న ఏ.ఐ.టి.యు.సి జాతీయ



సమితి సమావేశాల గురించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎఐటియుసి తాలుకా అధ్యక్ష కార్యదర్శులు మదు,చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు.

## లారీ, బస్సు ఢీ ..

### -బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి

నంద్యాల (సూర్య వాస్తవం)

నంద్యాల జిల్లా డోన్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లారీ ప్రైవేట్ బస్సు ఢీకొన్నాయి.డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఒక హెూటల్ ఎదురుగా లారీ ప్రైవేటు బస్సు ఢీకొట్టిన సంఘటనలో బస్సు డ్రైవర్



అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ కి చెందిన బస్సు బెంగళూరుకు వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వర్షం దెబ్బకు నష్టపోయిన రైతులను ఆదుకోండి ..

ఆదోని (సూర్య వాస్తవం):

ఆదోని మార్కెట్ యార్డ్ లో అకాల వర్షాల వల్ల వేరుశనగ పంట నీటిలో మునిగిపోయిన



రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.యల్ వరలక్ష్మి కి రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆమె కార్యాలయంలో వినతిని అందించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, కర్నూలు మండలం గౌరవ అధ్యక్షులు గొందిపర్ల మాజీ సర్పంచ్ జి ఆంజనేయులు మాట్లాడుతూ శుక్రవారం ఆదోనిలో అకాల వర్షం వల్ల 5722 బస్తాలు నీట మునిగి ముద్దయిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ అధికారి రైతు సంఘం నేతలు ఇచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించినది వెంటనే మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ కు పంపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతులకు న్యాయం జరగకపోతే నష్టపోయిన రైతులందరిని కలుపుకొని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి బండపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి సూర్య వాస్తవం

,రాయచోటి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహించిన



శాంతియుతరాలిని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు గత కొన్నేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ప్రజలకు సహకరించాలన్నారు. పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తమకు తోచిన కాడికి పేదలకు సేవ చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# బానిసత్వానికి ఇస్లాం వ్యతిరేకం

### ఎస్పీ మహబూబ్ హుస్సేన్

1600 సంవత్సరాలకు పూర్వమే స్వేచ్ఛ "మనిషి " జన్మ హక్కని సాటి మనిషిని బానిసగా మార్చడం దుర్మార్గం అని ప్రపంచానికి చాటి చెప్పారు మహమ్మద్ ప్రవక్త. బానిసత్వాన్ని రూపుమాపడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవడమే కాకా ఇస్లాం వేదికగా బానిసత్వాన్ని నిషేధించారు. ఆ కాలంలో బానిసత్వాన్ని రాచారిక వ్యవస్థ పెంచి పోషించేది. బలమైన రాజ్యాలు బలహీన రాజ్యాలపై దాడిచేసి గెలిచాక మగవారిని యుద్ధఖైదీ లు గాను ఆడవారిని చెరపట్టడం ఆనవాయితిగా ఉండేది. సదరుఅంశాన్ని మహమ్మద్ ప్రవక్త పూర్తిగా వ్యతిరేకించారు. బానిసలుగా ఉండే వారిని విడుదల చేయడం వారికి సమాజంలో ఉన్నతమైన చోటు కల్పించడం ఒక ఉద్యమంలా సాగింది మహమ్మద్ ప్రవక్త హయాంలో హజరత్ మహమ్మద్ బిలాల్ ఉదంతం ఓ చక్కటి ఉదాహరణ, మహమ్మద్ ప్రవక్త కు అత్యంత సన్నిహితులైన హజరత్ అబూబకర్ సిద్దిఖ్ తన సంపాదనలో ఒక భాగం ఖైదీలను విడుదల చేయడానికి



మాత్రమే ఉపయోగ పెట్టేవారంటే బానిసత్వాన్ని ప్రవక్త ఎంత తీవ్రంగా పరిగణించేవారో దీన్ని బట్టి అర్థం అవుతోంది. ప్రవక్త చూపిన సదరు మార్గమే భారతీయ ముస్లింల పాలిట వరంగా మారి భారత స్వాతంత్ర పోరాటంలో విదేశీ ఆంగ్లమూకలను అత్యంత సాహసపూరితంగా ఎదుర్కోవడానికి దోహదపడింది. మన స్వాతంత్ర్యన్ని హరించి మనల్ని బానిసలుగా చేసుకోచూసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల్ని ఎదుర్కోవడంలో భారత ముస్లిం పాత్రను చరిత్ర కాదనజాలదు. అటుపక్క బెంగాల్ లో నవాబ్ సిరాజుద్దీన్ దౌల, ఇటు దక్షిణాదిన కన్నడనాట షేరే మైసూర్ టిప్పు సుల్తాన్ తిరుగులేని పరాక్రమంతో విదేశీమూకలను అడ్డుకున్నారు. ఎందరో ముస్లిం త్యాగధనులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించారు. చరిత్ర ఈ విధంగా ఉంటే ముస్లింలను భారతీయ సంస్కృతి నుంచి విడదీయడానికి కొందరు మతోన్మాదులు ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ మీడియా లో పెట్రేగిపోతు విషం చిమ్ముతున్నారు. అలాంటి వారిని గుర్తించి చర్య తీసుకోవాల్సిన ప్రభుత్వాలు పట్టీ పట్టనట్టు వ్యవహరించడం క్షంతవ్యం కాదు. సమాజానికి హితవు కాదు.



కడప జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య.

– కడప సూర్య వాస్తవం క్రైమ్

## నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో యధావిధిగా ఆరోగ్య సేవలు

అమరావతి,ఆగస్ట్17 : ఏపీలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో యథావిధిగా ఎన్టీఆర్ వైద్యసేవలు కొనసాగుతాయని ఆస్పత్రుల సంఘం వెల్లడించింది. మంత్రి సత్యకుమార్‌తో రాష్ట్ర నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం నేతలు శనివారం చర్చలు జరిపారు. అనంతరం.. సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తమ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్న ఆయన.. పెండింగ్ బకాయిలు సోమవారం రూ.500 కోట్లు విడుదల చేస్తామని చెప్పారన్నారు.

# టీడీపీతో టచ్లోకి వస్తున్న వైసీపీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు

### పట్టణాలపై టీడీపీ జెండా!

కడప బ్యూరో సూర్యవాస్తవం

**వైసీపీకి భవిష్యత్ లేదని..**

ఐతే అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు తలకిందులైన తర్వాత వైసీపీకి భవిష్యత్ లేదని ఆ పార్టీకి చెందిన కప్పుకున్నారు.మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్లకు ఇంకా రెండేళ్ల పదవీ కాలం ఉంది. ప్రభుత్వం మారడంతో ఆయా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్మన్లు అంతా తమ అనుచరులను వెంటబెట్టుకుని ఉండటంతో ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తోంది. ప్రభుత్వం. పెద్దగా వ్యతిరేకత లేనిచోట్ల, వైసీపీ నేతలతో విసిగిపోయి, టీడీపీకి అనుకూలంగా ఉన్న స్థానిక సంస్థల ప్రతినిధులపై సీఎం చంద్రబాబు పట్టణాల్లో పసుపు జెండా ఎగరేసేందుకుసీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పక్కా వ్యూహం సిద్ధం చేస్తున్నారంటున్నారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు వైసీపీ అధిష్టానం క్యాడర్ చేజారకుండా

**ఏపీ లోకల్ పాలిటిక్స్ లోనూ టీడీపీ కూటమి హవా మొదలైందా? స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా చాలా టైం ఉన్నప్పటికీ అధికార పార్టీలోకే జంప్ చేయడానికి తహతహలాడుతున్నారు వైసీపీ లోకల్ లీడర్లు. ఇప్పటికే చిత్తూరు కార్పొరేషన్, పుంగనూరు మున్సిపాలిటీల్లో జెండా ఎగరేసిన టీడీపీ తాజాగా ఒంగోలు కార్పొరేషన్, హిందూపురం మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. ఇక విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లోనూ హవా చూపింది వరుసగా చోటుచేసుకుంటున్న ఈ మార్పులు వైసీపీకి డేంజర్ బెల్ మోగిస్తున్నట్లేనా? స్థానిక రాజకీయం కూడా రంగుమారుతుందా? అధికారం ఎక్కడుంటే ఆ పార్టీ గుప్పెట్లోనే స్థానిక సంస్థలు ఉంటుంటాయి. ఐతే ఏపీలో రాజకీయం దీనికి పూర్తి భిన్నంగా ఉంది. రాష్ట్రంలో 95 శాతం స్థానిక సంస్థల్లో ప్రతిపక్షం వైసీపీదే ఆధిపత్యం. మున్సిపాల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా, మండల పరిషత్ లలో ఏకఛత్రాధిపత్యం చెలాయిస్తోంది వైసీపీ. మూడేళ్ల క్రితం జరిగిన స్థానిక ఎన్నికలను అప్పటి ప్రతిపక్షంటీడీపీ బహిష్కరించడంతో వైసీపీ సునాయాశంగా స్థానిక సంస్థల్లో పాగా వేసింది.**



మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు టీడీపీతో టబ్లోకి వెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే చిత్తూరు కార్పొరేషన్, పుంగనూరు మున్సిపాలిటీల్లో కార్పొరేటర్లు కౌన్సిలర్లు వైసీపీకి బైబై చెప్పేసి టీడీపీలో చేరిపోయారు. దీంతో ఆ రెండు చోట్ల టిడిపి జెండా రెపరెపలాడుతోంది.

ఇక ఒంగోలు కార్పొరేషన్, హిందూపురం మున్సిపాలిటీలూ టీడీపీ ఖాతాలో చేరిపోయినట్లే సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డితో విభేదిస్తూ వైసీపీకి చెందిన మెజార్టీ కార్పొరేటర్లు సైకిల్ ఎక్కేశారు. దీంతో కార్పొరేషన్ లో పసుపు జెండా ఎగరేశారు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్. ఇక బాలయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం మున్సిపాలిటీ కూడా పసుపు మయమైంది. గత ఎన్నికల్లో వైసీపీ పూర్తిస్థాయి ఆధిపత్యం చూపిన హిందూపురంలో ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత లెక్కలన్నీ మారిపోయాయి. దీంతో మున్సిపల్ చైర్మన్ తో సహా 10 మంది కౌన్సిలర్లు పసుపు కండువాలు టీడీపీలో చేరతామంటూ రాయబారాలు పంపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తిరుపతి, ఏలూరు కార్పొరేషన్లలో మెజార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు ఆసక్తిచూపుతున్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గం కుప్పం మున్సిపల్ చైర్మన్ కూడా గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారు. ఐతే కొత్తగా పార్టీలోకి వచ్చేవారి విషయంలో టీడీపీలో అభ్యంతరాలు వ్యక్తమవడంతో చాలావరకు చేరికలుపెండింగ్లో ఉంచినట్లు చెబుతున్నారు.

**బలం లేదు..**

ప్రస్తుతం అధికార కూటమికి స్థానిక సంస్థల్లో ఎలాంటి బలం లేదు. తాడిపత్రి, కొండపల్లి, దర్శి మున్సిపాలిటీలను మాత్రమే గెలుచుకుంది. ఇందులో దర్శి మున్సిపాలిటీపై కోర్టులో వివాదం నడుస్తోంది. అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందాలంటే స్థానిక సంస్థల బలం ఎంతో అవసరం. వీటి ఎన్నికలకు ఇంకా చాలా సమయం కొంత సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో స్థానిక ప్రతినిధులను చేర్చుకునే విషయమై ఎమ్మెల్యేలకు గ్రీన్సిగ్నల్ ఇచ్చారంటున్నారు. సీఎం అనుమతి లభించడంతోనే ఒంగోలు, హిందూపురంపై ఒకేరోజు పసుపు జెండా ఎగరేశారని చెబుతున్నారు. ఇక రానున్న రోజుల్లో చేరికలు మరిన్ని ఎక్కువయ్యే అవకాశం ఉందంటున్నారు. ముఖ్యంగా తిరుపతి, విశాఖ కార్పొరేషన్లు టీడీపీ ఖాతాలో చేరడానికి ఎంతో సమయం పట్టదంటున్నారు. ఇప్పటికే విశాఖలో స్టాండింగ్ కమిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. దీంతో ఆయా కార్పొరేషన్లలో అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోందంటున్నారు. మొత్తానికి నగరాలు, చర్యలు చేపట్టి నష్ట నివారణ చర్యలు చేపట్టింది. జడ్పీటీసీలకు వైసీపీ అధిష్టానం నుంచి పిలుపు కడప జిల్లా జడ్పీటీసీలు ఈ నెల 21వ తేదీ విజయవాడకు రావాలంటూ వైసీపీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి నిలుపుకోవడానికి మాజీ సీఎం జగన్ జడ్పీటీసీలతో సమావేశం అవుతున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామా చేయడంతో జడ్పీ ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి సంబందించి కడప జిల్లా వైసీపీ జడ్పీటీసీలతో వైసీపీ అధినేత చర్చించనున్నట్లు సమాచారం.

# ఏపీలో వరుస కేసులు.. ఒకరి తర్వాత ఒకరు..

### నెక్స్ట్ లిస్ట్ లో వచ్చే పేరు ఎవరిదో?

కడప బ్యూరో సూర్యవాస్తవం

వరుస కేసులతో వైసీపీ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మంగళగిరిలో టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో సజ్జల, ఆళ్ల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాశ్, లేళ్ల అప్పిరెడ్డిజా గన్నవరం కార్యాలయంలో దాడికి సంబంధించి వల్లభనేని వంశీ, గుడివాడలో స్థానికుల ఫిర్యాదుతో కొడాలి నాని, కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై వివిధ కేసులు నమోదు చేసిన ప్రభుత్వం.. తాజాగా మాజీ మంత్రులు రోజా, ధర్మాన కృష్ణదాస్ పై ఉచ్చు బిగించినట్లు సమాచారం.

**ఆడుదాం ఆంధ్ర పోటీల్లో అవినీతి?**

ఆడుదాం ఆంధ్ర పోటీల్లో అవినీతికి పాల్పడినట్లు ఈ ఇద్దరిపై విజయవాడకు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదుపై విచారణకు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం. దీంతో రోజా, ధర్మాన కూడా సర్కార్ రాడార్లోకి వచ్చేసినట్లు కనిపిస్తోందంటున్నారు. గత ప్రభుత్వంలో గ్రామీణ నుంచి క్రీడలను ప్రోత్సహించాలని ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రీడల నిర్వహణలో భాగంగా వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి.

చంద్రబాబు ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఈ ఆరోపణలు వెల్లువెత్తగా, ఇప్పటివరకు ఎవరూ ఫిర్యాదులు చేయలేదు. కానీ, అధికార, ప్రతిపక్షాల మధ్య ఆడుదాం ఆంధ్రా స్కాంపై మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. ఐతే, ఆడుదాం ఆంధ్రాపై ఎన్ని ఆరోపణలు వచ్చినా, అప్పటి క్రీడా మంత్రిగా రోజా మాత్రం స్పందించలేదు. వాస్తవానికి ఎన్నికల్లో ఓటమి తర్వాత రోజా పొలిటికల్ యాక్టివిటీస్ పూర్తిగా తగ్గించేశారు. తమిళనాడులో వివిధ పుణ్య క్షేత్రాలను సందర్శించేందుకు ఎక్కువ సమయం కేటాయించారు. ఈ మధ్య విదేశీ పర్యటనకు వెళ్లారు. ఇదేసమయంలో ప్రభుత్వం మాత్రం ఆడుదాం ఆంధ్రా పోటీల్లో అవినీతిపై తీగ లాగడం మొదలుపెట్టింది. ఇందులో రోజాకు బాగస్వామ్యం ఉందని ఆరోపిస్తూ విజయవాడకు చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి, ఏపీ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పాత్ర కూడా ఉందని ఫిర్యాదుదారు ఆరోపించడమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. వాస్తవానికి ప్రభుత్వం రోజాను టార్గెట్ చేయగా, ధర్మాన కృష్ణదాస్ పేరు అనూహ్యంగా వచ్చి చేరిందని టాక్



వినిపిస్తోంది. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించాక వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా రెచ్చిపోయారనే విమర్శలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రులు కొడాలి నాని, జోగి రమేశ్, రోజా, మాజీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టార్గెట్గా ఉచ్చుబిగించింది. చంద్రబాబు కుటుంబంపై ఇష్టానుసారం మాట్లాడటమే కాకుండా, వీరంతా హద్దుమీరి ప్రవర్తించారని ఆరోపిస్తోంది టీడీపీ. ఇక ఇదే సమయంలో వీరి ప్రమేయం ఉన్న వివిధ కేసులు వెలుగుచూస్తున్నాయి. వీరంతా అధికారంలో ఉండటంతో ఫిర్యాదు చేసేందుకు వెనకడుగు వేసిన బాధితులు, కొత్త ప్రభుత్వంలో చర్యలు ఉంటాయనే భరోసాతో పోలీస్ స్టేషన్ తలుపు తడుతున్నారంటున్నారు. ఇక గతంలో చోటుచేసుకున్న టీడీపీ ఆఫీసులపై దాడులకు సంబంధించిన కేసులకు బూజు దులిపి చర్యలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుండటంతో కొడాలి, వల్లభనేని వంటివారు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మిగిలిన వారు గుట్టుచప్పుడుగా.. తను ఆచూకీ తెలియకుండా తిరుగుతున్నారంటున్నారు. ఇక రోజాపైనా విచారణకు ప్రభుత్వం తాజాగా ఆదేశించడంతో%%. ఈ ఫైర్ బ్రాండ్ లీడర్ భవిష్యత్పైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**రోజాను అరెస్టు చేసే అవకాశాలు?**

ఆడుదాం ఆంధ్రా పోటీల్లో రోజా ప్రమేయం ఉన్నట్లు పక్కా ఆధారాలతో ఫిర్యాదు అందినట్లు చెబుతున్నారు టీడీపీ నేతలు. దీంతో రోజాను కూడా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తానికి టీడీపీ రాడార్లోకి రోజా చేరడంతో ఆమెపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని అధికార, ప్రతిపక్షాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. మరోవైపు వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులు, రెండో కంటికి తెలియకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తున్నారు.

**వరుస కేసులు.. ఒకరి తర్వాత ఒకరు.. ఈ రోజు ఒకరు.. రేపు ఇంకొకరు నెక్స్ట్ లిస్టో వచ్చే పేరు ఎవరిదో..? వైసీపీ నేతలకు షాక్ మీద షాక్ ఇస్తోంది. ప్రభుత్వం అధికారంలో ఉండగా, టీడీపీ నేతలను వెన్నాడినట్లు ఇప్పుడు ప్రభుత్వం తమను వెంటాడుతుండటంతో ఏం చేయాలో తేల్చుకోలేక దిక్కులు చూస్తున్నారు ఫ్యాన్ పార్టీ నేతలు. కొందరు విదేశాలకు చెక్కేయాలని ప్లాన్ చేస్తుంటే.. మరికొందరు సొంత నియోజకవర్గంలోనూ కనిపించకుండా తిరుగుతున్నారు. ఇప్పటివరకు వైసీపీలో కీలకంగా పనిచేసిన చాలా మందిపై కేసులు నమోదవగా, ఇప్పుడు మాజీ మంత్రులు రోజా, దర్మాన కృష్ణదాస్ వంతు వచ్చిందా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఆడుదాం ఆంధ్రా స్కాంలో వీరిపై యాక్షన్ ఉంటుందనే ప్రచారం పొలిటికల్ హీట్ పెంచేస్తోంది.**

ఇప్పటివరకు దేవినేని అవినాశ్, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. చెవిరెడ్డిని బెంగళూరులో అవినాశ్ ను హైదరాబాద్ లో అడ్డుకుని ఏపీకి పంపించారు అక్కడి పోలీసులు. ఇప్పటివరకు రోజాపై లుక్ అవుట్ నోటీసులు లేకపోవడంతో ఆమె గత నెలలో విదేశీ పర్యటనకు వెళ్లారు. ఇక ఇప్పుడు సీఐడీకి అందిన ఫిర్యాదుతో రోజాపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే ఆమె కూడా దేశం దాటి వెళ్లే అవకాశాలు కోల్పోతారంటున్నారు. మొత్తానికి వైసీపీ నేతల టార్గెట్గా ప్రభుత్వం పకడ్బందీగా స్కెచ్ వేయడం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది.

## చిత్తూరు ప్రభుత్వం నాయబ్ ఖాజిగా సయ్యద్ ఇమ్రాన్

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 17 :



చిత్తూరు నియోజకవర్గ ప్రభుత్వ నయాబ్ ఖాజీగా సయ్యద్ ఇమ్రాన్ ను నియమిస్తూ చిత్తూరు రెవెన్యూ డివిజన్ ప్రభుత్వ ఖాజీ మీర్జా అలీ అక్బర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇమ్రాన్ నియామకంతో ముస్లిం సంఘాలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఇంటింటికి నీటి కుళాయి సర్వే పరిశీలించిన కమిషనర్ డా. జె అరుణ

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 17 : చిత్తూరు నగరంలో జరుగుతున్న ఇంటింటికీ నీటి కుళాయి సర్వే (వాటర్ సప్లై గ్యాప్ అనాలసిస్ సర్వే) ను నగర కమిషనర్ డా. జె అరుణ పరిశీలించారు. శనివారం ఉదయం కమిషనర్ టెలిఫోన్ కాలనీలో పర్యటించారు. వార్డు అమినిటీ, అడ్మిన్ కార్యదర్శులు ఇంటింటికి నీటి కుళాయి సర్వే చేస్తున్న తీరును



పర్యవేక్షించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటిని అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తుందని.. ఈ సర్వే క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలన్నారు. కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి సదరు ఇంటికి కుళాయి కనెక్షన్ ఉందా లేదా? ఉంటే రికార్డుల్లో నమోదయిందా లేదా? కుళాయి ఉండి రికార్డుల్లో నమోదు కానివి? రికార్డుల్లో నమోదయి ఉండి కనెక్షన్ లేనివి? నీరు ఏ సమయంలో సరఫరా అవుతుంది వంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి శుభ్రమైన నీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో చేస్తున్న ఈ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈ రమణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు రైతుకు సంబంధించిన డాక్యుమెంట్ అందజేయండి. పిఎసిఎస్ బ్యాంక్ మేనేజర్ గంగిరెడ్డి.

బంగారుపాలెం సూర్య వాస్తవం న్యూస్ ఆగష్టు 17.



చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం డిజిటల్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ విజయవాడ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చంద్రశేఖరపురం పిఎసిఎస్ కు ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు సంఘ ఖాతాలను కంప్యూటరీ కరణలో భాగంగా సహకార సంఘాలలో సభ్యత్వం ఉన్నవారు అక్టోబర్ రెండవ తేదీ లోపు అందరి మెంబర్షిప్ పూర్తి చేయడానికి ఖాతాదారులు తమ భూమి పాసుబుక్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాన్ కార్డ్, నామిని యొక్క ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, ఫోన్ నెంబర్ జతచేసి సంఘ కార్యాలయానికి అందజేయవలెనని మేనేజర్ గంగిరెడ్డి తెలిపారు. ఈ విషయంపై అన్ని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.రైతుల మెంబర్షిప్ పూర్తి చేయడానికి బ్యాంకు మేనేజర్ గంగిరెడ్డి, సూపర్వైజర్ రాజశేఖర్, సీఈఓ రామ్మూర్తి, బ్యాంకు సిబ్బంది రైతులను హెచ్చరిస్తూ వారి గ్రామాలకు వెళ్లి తొందరగా ఈ సబ్మిట్ పూర్తి చేయాలని వారు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఎంపీడీవో ఎంఆర్ఓ సహకారంతో తాము గ్రామాల్లో పర్యటిస్తూ వారి సహకారంతో పనులు పూర్తి చేయడానికి సహకరిస్తున్నామని రైతులు కూడా ఇందుకు తొందరగా సహకరించాలని బ్యాంకు మేనేజర్ గంగిరెడ్డి తెలిపారు.

## సిద్దవటంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల నిరసన

సిద్దవటం సూర్యవాస్తవం:

పశ్చిమబెంగాల్లో వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ సిద్దవటంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిరసన వ్యక్తం చేశారు.




నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలంటూ విధులు బహిష్కరించి నేలపై కూర్చుని నినదించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా రమణయ్య

అన్నమయ్య జిల్లా ( రైల్వే కోడూరు సూర్య వాస్తవం)

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం గొళ్ళవారిపల్లి చెందిన ప్రముఖ న్యాయవాది జల్లి నారాయణ ఆధ్వర్యంలో మొగరాజు రమణయ్య కు రాష్ట్ర బిజెపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమించబడిన సందర్భంలో ఆయన కు ఘన సన్మానాన్ని నిర్వహించారు. రమణయ్య సన్మానించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంజనీర్ రాజగోపాల్, మోడపోతుల పాపయ్య, సాఫ్ట్వేర్ ఇంజనీర్ జల్లి సాయిరాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోల్‌కత్తా ఘటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 17.

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కే




శిరీష ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశానుసారం శనివారం కోల్కత్తా ఘటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె శిరీష మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలోని ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో వైద్య సేవలు అందిస్తున్న డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్ ను అత్యాచారం చేసి హతమార్చిన ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సత్వర న్యాయం జరగాలని నిందితులపై తీసుకునే చర్యలు వైద్యులపై వైద్య సిబ్బందిపై దాడులకు పాల్పడితే వారికి వెన్నులో వణుకు వచ్చేలా ఉండాలని ఆ విధమైనటువంటి కఠిన శిక్షలు అమలు చేయాలని ఆమె కోరారు. బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని ప్రభుత్వానికి




డాక్టర్స్ యూనియన్ తరపున ఆమె తెలిపారు. బాధితురాలికి బాసటగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ప్లకార్డులను ప్రదర్శించారు.నాలుగు రోడ్ల కూడలి వద్ద రోడ్డుపై పైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి స్వరూప్, డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ షాలిని, డాక్టర్ అఖిల్, వైద్య సిబ్బంది సుమతి,నిజాముద్దీన్, బాబు,జయచంద్ర, పుష్పలత, వంశీ, కవిత, భువన తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ ఆంధ్ర ఏ 2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయండి

### పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంబందిత శాఖలు రానున్న ఐదేళ్లకు ప్రణాళికను సిద్ధం చేయండి

**ప్రతి సంవత్సరం 15% వృద్ధి రేటు తో ప్రణాళికల రూప కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టండి: జిల్లా కలెక్టర్**

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 17 :

వికసిత్ ఆంధ్ర ఏ 2047 లో భాగంగా జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు వికసిత్ ఆంధ్ర ఏ 2047లో భాగంగా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనపై జిల్లాలోని



వివిద సంబందిత జిల్లా శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్ఏ2047 దిశగా జిల్లాకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను 12 అంశాల ప్రాతిపథికన రూపొందించాలని జిల్లా స్థాయిలో వ్యవసాయ అనుబంద రంగాలు, పరిశ్రమలు, సేవారంగం వారీగా సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంద రంగాలలో రైతులకు లాభసాటి దిశగా చేయవలసిన అంశాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యత కలిగిన వారిని సిద్ధం చేయడం, టూరిజం, ఏకో టూరిజం అభివృద్ధి ఇలా ప్రతీ రంగంలో వృద్ధికి సంబందిత శాఖల పరిధిలో సామర్థ్యాలను అంచనా వేసుకొని ఉన్న ప్రతికూలతలను మార్చడానికి తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అయ్యే పథకాలు పేదరికాన్ని తగ్గించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డ్వామా పి



డి రాజశేఖర్, పి ఆర్,ఆర్ %డ% బి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఇ లు, చంద్రశేఖర్,ఉమా మహేశ్వర రెడ్డి, విజయకుమార్ సి పి ఓ సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ , మధుసూదన్ రెడ్డి డాక్టర్ ప్రభాకర్, డి ఇ ఓ దేవరాజులు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి తులసి, జెడ్ పి సి ఎ ఓ గ్లోరీయ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొబైల్ యాప్ ద్వారా మహిళా సంఘాలకు జీవనోపాధి

కుప్పం ఆగస్టు 17 సూర్య వాస్తవం

కుప్ప మున్సిపాలిటీ పరిధిలోని 1059 మహిళా స్వయం సహాయక సంఘ సభ్యుల కుటుంబాల్లో జీవనోపాధి పెంపొందించేందుకు మెప్మా సిబ్బందిసర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా శనివారం కుప్పం



మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు 10, 13వ వార్డులలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల కుటుంబంలోని వారికి వారి పిల్లలకు వ్యాపారం చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వారిని గుర్తించి నైబర్హుడ్ బిజినెస్ యూనిట్ యాప్ (ఎన్.బి.యు) ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ యాప్ ద్వారా ఎస్ఎల్ఎఫ్- ఆర్ పి/కో ద్వారా లాగిన్ స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాధి వివరాలు వారి కుటుంబంలోని నిరుద్యోగుల వివరాలను నమోదు చేస్తున్నారు ఆయా కుటుంబాలలోని నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకునేందుకు ఆసక్తి చూపిస్తే వారికి ఎమ్మెస్ ఎంఈ ద్వారా సహాయ సహకారాలు అందించినట్లు మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాస్ రావు



తెలిపారు. దీనికోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మెప్మా సిబ్బంది మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 18 వ తేది వరకు రెండు రోజులపాటు ఈ యాప్ ద్వారా వాస్తవ సమాచారాన్ని సేకరించనున్నారు. స్వయం సహాయక సంఘాల కుటుంబంలోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కుప్పం మున్సిపల్ పరిధిలో ఉన్న 1059 మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు తెలియజేశారు.

## మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా సమితి డిమాండ్

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 17 :

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, కలకత్తా ఆర్ జి కే ఆర్ వైద్యశాలలో ఆన్ డ్యూటీ లో ఉన్న మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన దుండగులను రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ అధికారులు వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు,



ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.విజయ గౌరీ , చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష , కార్యదర్శులు బి. కుమారి, ఏ .జమీలాభి, ఏ. కవిత లు హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం అమలు చేస్తున్న దిశా, ఫోక్స, నిర్భయ చట్టాలను తూతూ మంత్రంగా కాకుండా నిక్కచ్చిగా నిజాయితీగా చట్టాన్ని అమలు చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని అన్నారు. అధికార పార్టీ రాజకీయ నాయకుల మాటల విని పోలీసులు తొత్తులుగా వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కలెక్టరేట్ లో సుందరీకరణకు చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టర్

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 17 :

చిత్తూరు కలెక్టరేట్ లో సుందరీకరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణాన్ని పరిశీలించి ఆవరణలో గల వివేకానంద భవన్, జ్యోతిరావ్ పూలే భవన్, అంబేద్కర్ భవన్ లు చుట్టూ ఉన్న విశాలమైన ప్రాంతంలో గల పిచ్చి మొక్కలను తొలగించి సుందరీకరణ పనులు చేపట్టాలని హార్టికల్చర్ డి డి మధుసూధన్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టరేట్ లో పచ్చదనం పెంపునకు అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఆటో కారు ఢీ పలువురికి గాయాలు

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 17.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రం వద్ద జాతీయ రహదారిపై వి.కోట మండలం నడమంద్రంకు చెందిన బంధువులు యాదమరి మండలం ఓటెరుపల్లి నుండి స్వంత గ్రామానికి ఆటోలో తిరిగి వస్తూ ఉండగా పలమనేరు




నుండి చిత్తూరు వైపు వేళ్ళుచున్న కారు ఢీకొనడంతో ఆటోలో ఉన్న శివ,సురేష్, చిన్నమ్మ,రాజేష్, తదితరులకు గాయాలు కావడంతో 108 పైలెట్ కృష్ణమూర్తి, అమ్ములు వారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికను రూపొందించండి

### కీలక రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి: జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప సూర్య వాస్తవం

విజన్ ఆంధ్ర 2047 లో భాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ పై ఒక్క రోజు వర్క్షాపు కడప జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకుని వాటి లక్ష్యాలను సాధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పనపై జిల్లా అధికారులతో నిర్వహించిన ఒక్క రోజూ వర్క్షాపులో జాయింట్ కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారుఒకరోజు పాటు జరగనున్న ఈ వర్క్షాపులో 45 శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విజన్ ఆంధ్ర 2047 యాక్షన్ ప్లాన్ లో భాగంగా రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటికి అమలు చేయడానికి ఐడియాస్ తో యాక్షన్ ప్లాన్ రూపొందించి సెప్టెంబర్ 15 లోపల సబ్మిట్ చేయాలన్నారు పేదరిక నిర్మూలన, సోషల్ అండ్ ఫిజికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, జీవన ప్రమాణాలు పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఆర్థికాభివృద్ధి రూ.59,472 కోట్ల నుంచి రూ. కోట్ల1,19,620 మేరకు పెరిగేలా అభివృద్ధి వ్యూహాలను రచించాలన్నారు.అలాగే తలసరి ఆదాయం రూ.2,40447 నుంచి రూ.4,83,624కు పెంచేలా కీలకమైన శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ రంగంలో 34.64% పారిశ్రామిక రంగంలో 26.73% సేవారంగంలో 38.63% వాటా ఉందన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం స్థూల రాష్ట్ర ఆదాయంలో జిల్లా సుమారు నాలుగు శాతం సహకారం అందించిందని, భవిష్యత్తులో ఐదు శాతం అంతకంటే ఎక్కువ సహకారం అందించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలని అన్నారు.జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం అయినందున జిల్లాలో రైతులు పండించే పంటలను మార్కెటింగ్ చేసే అంశంపై ప్రత్యేక



దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో అరటి పంట ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందువలన వాటిని జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేసి ఆదాయం పెంచే విధంగా ఆలోచించాలన్నారు.పశుసంవర్ధక శాఖ సంబంధించి పాడి పరిశ్రమ అభివృద్ధి, పాల ఉత్పత్తుల తయారీ, పొట్టేళ్ల పెంపకం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.జిల్లాను పారిశ్రామిక రంగంలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలన్నారు.సున్నపురాయి యురేనియం వంటి విలువైన ఖనిజాలు సమృద్ధిగా ఉన్నందున మైనింగ్ మరియు సంబంధిత పరిశ్రమలను విస్తరించడానికి కృషి చేయాలన్నారు.జిల్లాలో సిమెంట్, టెక్స్టైల్ పంచదార వంటి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను కల్పించి ఆర్థిక స్థిరత్వానికి తోడ్పాటునందించాలన్నారు. జిల్లాలో గండికోట, సిద్ధవటం కోట,ఒంటిమిట్ట పుష్పగిరి దేవాలయాలు వంటి చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాలలో మరిన్ని మౌలిక వసతులు కల్పించి ఆదాయ వనరులు సృష్టించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే జిల్లాస్థాయిలో,మండల స్థాయిలో రంగాలవారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని అక్కడ ప్రత్యేకంగా ఉత్పత్తి అయ్యే వాటిని అభివృద్ధి చేసి జిఐ టాగ్ స్థాయి వరకు తీసుకెళ్లాలన్నారు. అలాగే కొత్త ఐడియాలతో వేస్ట్ టు వెల్త్ అభివృద్ధిలో భాగంగా ప్లాస్టిక్ నుంచి సంపద సృష్టించే విధంగా మున్సిపాలిటీలు దృష్టి సారించాలన్నారు.

రానున్న ఐదేళ్లలో రాష్ట్రస్థాయిలో వృద్ధిరేటును 15 శాతం నిర్దేశించుకున్న నేపథ్యంలో జిల్లాలో కీలక రంగాలను అభివృద్ధి చేసి జిల్లా ఆర్థిక ఆదాయ వనరులను పెంచి జిల్లా వృద్ధిరేటును కూడా 15% సాధించేందుకు కృషిచేసి విజన్ ఆంధ్రకు అధికారులందరూ సహకారం అందించాలన్నారు జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి డిపార్ట్మెంటల్ ఆక్టివిటీస్ చేయడానికి 9 మంది నోడల్ ఆఫీసర్స్ ను కూడా నియమించడం జరిగిందన్నారు. అంతకుముందు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ విజన్ ఆంధ్ర 2047 ప్రణాళిక లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు, డి.ఆర్.డి.ఎ పి.డి ఆనంద్ నాయక్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి సరస్వతి, డి పి ఓ ప్రభాకర్, జిల్లా విద్యాధికారి అనురాధ, మెప్మా పీడీ సురేష్, ఎన్.ఐ.సి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపియూడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కడప బ్యూరో సూర్యవాస్తవం

ఏపీయూడబ్ల్యూజె (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఎపియూడబ్యూజె రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సామ్న స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి. వెంకటరెడ్డి, యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని జడ్పీ కార్యాలయం ఆవరణం, మెప్మా వారి శ్రీవిజయసేవాసమితి నిరాశ్రయుల వసతి గృహంలోని అభాగ్యులు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏపియూడబ్ల్యూజె అతి పెద్ద జర్నలిస్టు యూనియన్ అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమ సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. జర్నలిస్టులకు రావాల్సిన ఇంటి స్థలాలు, అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణలను నిక్కచ్చిగా అందించి యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మరోకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకపోతామని పేర్కొన్నారు.



Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

సినిమా
CINEMA

ఆదివారం,
18 ఆగస్టు 2024



# ప్రభాస్‌తో హను రాఘవపూడి మూవీ



పూజాకార్యక్రమాలతో ప్రారంభం వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# చలనచిత్ర అవార్డులు..

## విజేతలకు సినీ ప్రముఖుల అభినందనలు

70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను శుక్రవారం కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. ఉత్తమ చిత్రం అవార్డు మలయాళ సినిమా 'ఆట్టమ్'ను వరించగా.. ఉత్తమ నటుడి పురస్కారం 'కాంతార' సినిమాకుగాను రిషబ్ శెట్టికి దక్కింది. ఉత్తమ నటి పురస్కారానికి నిత్యమీనన్ (ఔతిబితాజీ ఓ౹నినీని) (తిరుచిట్రంబళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్)ను జ్యూరీ సంయుక్తంగా ఎంపిక చేసింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగానూ ఈ అవార్డుల జాబితాను ప్రకటించారు. ఇక అవార్డులు వచ్చిన వారికి స్టార్స్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ వంటి వారంతా విజేతలకు అభినందనలు తెలిపారు. జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ ప్రాంతీయ చిత్రాల విభాగంలో తెలుగు నుంచి కార్తికేయ - 2 అవార్డు పొందటం సంతోషకరం. ఉత్తమ నటి నిత్యమీనన్, ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి, ఉత్తమ నృత్య దర్శకుడిగా ఎంపికైన జానీ మాస్టర్‌కు హృదయపూర్వక అభినందనలు అని పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ చలనచిత్ర పురస్కార విజేతలకు అభినందనలు. ఉత్తమ నటుడు రిషబ్‌శెట్టి, ఉత్తమ నటి నిత్యామేనన్.. ఉత్తమ చిత్రం 'ఆట్టమ్', 'కార్తికేయ 2' మేకర్స్‌కు అలాగే ఇతర పురస్కార గ్రహీతలందరికీ అభినందనలు అంటూ చిరంజీవి తెలిపారు. రిషబ్‌శెట్టికి అభినందనలు. 'కాంతార' చిత్రానికి ఉత్తమ నటుడి పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉంది. అందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నవ్యక్తివి. 'కాంతార' చిత్రంలో నీ అభినయం గుర్తుకు వస్తే ఇప్పటికీ నాకు గూస్‌బంప్స్ వస్తున్నాయని ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ అవార్డ్ విజేతలందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. రిషబ్ శెట్టి ఉత్తమ నటుడు అవార్డుకు అర్హుడు. అలాగే నా చిరకాల స్నేహితురాలు నిత్యమీనన్ ఉత్తమ నటిగా అవార్డును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. జాతీయ అవార్డులు గెలుపొందిన అందరికీ నా శుభాకాంక్షలు. నిఖిల్, చందు మొండేటిలకు ప్రత్యేక అభినందనలు అని అల్లు అర్జున్ అన్నారు. ఇంకా పలువురు ప్రముఖులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## 22 నుంచి ఓటిటిలోకి కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు.

## మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు.



## 'బిగ్ బాస్'లోకి హాట్ బ్యూటీ

ఇప్పటికే తెలుగు బిగ్ బాస్ ఏడు సీజన్లు పూర్తి చేసుకుంది. ఎనిమిదవ సీజన్ కూడా త్వరలోనే మొదలు కాబోతోంది. షో మొదలవడానికి ఇంకా సమయం ఉంది కానీ ఇప్పటినుంచే ఎంపికలు సెషన్ నడుస్తోంది. నాగార్జున హోస్ట్ చేయబోతున్న ఈ సీజన్లో ఆసక్తికరమైన వ్యక్తులను పంపి టీఆర్పి ప్రధానంగా షో నడిపే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఒక కొత్త పేరు లిస్టులో ఆడ్ అయింది. ఆమె ఇంకెవరో కాదు జ్యోతి రాయ్ అలియాస్ జ్యోతి పూర్వజ్. తెలుగులో గుప్పెడంత మనసు అనే సీరియల్ తో ఆమె తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయింది. అందులో హీరో తల్లి పాత్రలో ఆమె అలరించింది. అయితే అంతకు మునుపే ఆమె కన్నడలో అనేక సీరియల్స్ చేసింది. తెలుగులో సుక్కు పూర్వజ్ అనే దర్శకుడుతో ప్రేమలో పడి పెళ్లి కూడా చేసుకుంది. బుల్లితెర మీద ఎంత పద్ధతిగా కనిపిస్తుందో సోషల్ మీడియాలో దానికి భిన్నంగా అందాలు ఆరబోస్తూ కనిపించడం ఆమె స్పెషాలిటీ. ఈ లేటు వయసు భామ హాట్ హాట్ ఫోటోషూట్లు చేస్తూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా వార్తలలోకి వస్తోంది. అయితే ఆమె బిగ్ బాస్ ఇంట్లోకి అడుగుపెట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. నిజానికి ఇప్పటికే విష్ణు ప్రియ, రీతు చౌదరి లాంటి హాట్ భామలు లోపలకి వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతుంది. వాళ్లకు జ్యోతి కూడా తోడైతే ఇక ఈ సీజన్ హాట్ నెస్ కి ఏ మాత్రం ఢోకా లేదని ప్రచారం జరుగుతోంది. ఒక్కసారి కమిట్ అయితే లిమిటే లేదు అనే క్యాప్షన్ తో వస్తున్న ఈ ఏడాది సీజన్ ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సి ఉంది.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

SPORT
SPORTS

## ద్రవిడ్ కొడుకు కళ్లు చెదిరే సిక్సర్

టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తనయుడు సమిత్ ద్రవిడ్ కళ్లు చెదిరే సిక్సర్‌తో ఆకట్టుకున్నాడు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహారాజా ట్రోఫీలో మైసూర్ వారియర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న సమిత్.. బెంగళూరు బ్లాస్టర్స్‌తో శుక్రవారం జరిగిన తమ రెండో మ్యాచ్‌లో భారీ సిక్సర్ కొట్టాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో మైసూర్ వారియర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి నిర్ణీత 18 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఎస్‌యూ కార్తీక్, సీఏ కార్తీక్ నిలకడగా ఆడారు. ఎస్‌యూ కార్తీక్ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన సమిత్ ద్రవిడ్.. జ్ఞానేశ్వర్ నవీన్ వేసిన ఏడో ఓవర్‌లో భారీ సిక్సర్ కొట్టాడు. ఈ ఓవర్ నాలుగో బంతిని నవీన్.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా షార్ట్ పిచ్ బాల్‌గా వేయగా.. సమిత్ లెగ్ సైడ్ అద్భుతంగా సిక్సర్ తరలించాడు. ఈ సిక్సర్‌కు అభిమానులతో పాటు ఆటగాళ్లు అవాక్కయ్యారు. కానీ ఆ మరుసటి బంతికే సమిత్ ఔటయ్యాడు. మొత్తం ఏడు బంతుల్లో ఏడు పరుగులే చేశాడు. ప్రస్తుతం సమిత్ ద్రవిడ్ సిక్సర్‌కు



సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. తండ్రికి తగ్గ తనయుడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అతి త్వరలోనే సమిత్ ద్రవిడ్ టీమిండియాకు ఆడుతారని జోస్యం చెబుతున్నారు. అనంతరం బెంగళూరు బ్లాస్టర్స్.. ఐదు బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. సమిత్ ద్రవిడ్.. ఈ టోర్నీ వేలంలో రూ. 50 వేల బేస్ ప్రైజ్‌కు అమ్ముడుపోయాడు. రెండు మ్యాచ్‌ల్లో వరుసగా 7 పరుగులే చేసి నిరాశపరిచాడు.



## జెర్సీలు మార్చుకున్న మను, కైఫ్

భారత స్టార్ షూటర్ మను భాకర్ ఢిల్లీలో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్‌తో కలిసి జెర్సీలను మార్చుకున్నారు.గురువారం నాడు కైఫ్, భాకర్ తమ ఆటోగ్రాఫ్ ఉన్న జెర్సీలను మార్చుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ 2024లో భారతదేశం సాధించిన పతక విజయాన్ని కలిసి జరుపుకున్న మను భాకర్ అలాగే మిగిలిన భారత బృందం దేశభక్తి మూడ్ లో ఉన్నారు. బోట్ సహ వ్యవస్థాపకుడు అమన్ గుప్తా కూడా ఈ కార్యక్రమానికి హాజరై మను భాకర్‌తో కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. లండన్ 2012లో భారత కాంస్య పతక విజేత కూడా హాజరై మహ్మద్ కైఫ్ తో కలిసి చిత్రాలను క్లిక్ చేశాడు. ఢిల్లీ హోటల్‌లో వేడుకకు ముందు లోక్ కళ్యాణ్ మార్గ్ లోని ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో భారత బృందం సమావేశమైంది. పారిస్ ఒలింపిక్స్ 2024లో పాల్గొన్న భారత బృందాన్ని ప్రధాని మోదీ సత్కరించారు. భారత పురుషుల హాకీ జట్టు, అమన్ సెహ్రావత్ తమ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీకి సంతకం చేసిన జెర్సీని బహుమతిగా అందించారు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్, సరబ్జోత్ సింగ్, అమన్ సెహ్రావత్, స్వప్నిల్ కుసాలే, విజేత హాకీ జట్టు సభ్యులతో ప్రధాని మోదీ ఫోటోలు దిగారు.ప్రధాని మోదీ



భారత ఒలింపిక్ బృందాన్ని ప్రశంసించారు. మూడవసారి రాష్ట్రపతి అయిన తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి చేసిన మొదటి ప్రసంగంలో క్రీడలలో భారత అథ్లెట్ల ప్రదర్శనను ప్రశంసించారు. "నా ప్రియమైన దేశప్రజలారా, ఈ రోజు మనం పారిస్ ఒలింపిక్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న యువతను కలిగి ఉంది. 140 కోట్ల మంది భారతీయుల తరపున, నేను మా అథ్లెట్లందరినీ అభినందించాలనుకుంటున్నాను. మేము కొత్త కలలు, సంకల్పాలతో ముందుకు సాగుతాము. మా నిరంతర కృషితో వాటిని సాధిస్తాము. మరికొద్ది రోజుల్లో మన పారా అథ్లెట్లు కూడా పారిస్‌కు వెళతారు. పారిస్ లో రెండు కాంస్య పతకాలు సాధించిన పిస్టల్ షూటర్ మను భాకర్‌తో సహా పలువురు అగ్రశ్రేణి క్రీడాకారులు, భారత హాకీ జట్టు సభ్యులు గురువారం ఉదయం దేశ రాజధానిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. వీరిలో స్టార్ గోల్ కీపర్ పిఆర్ శ్రీజేష్ కూడా ఉన్నారు. అతను ఇటీవల జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకున్న తర్వాత రిటైరయ్యాడు. పారిస్ ఒలింపిక్స్‌లో భారతదేశం మొత్తం ఆరు పతకాలతో (ఐదు కాంస్యం, ఒక రజతం) ముగిసింది, మొత్తం పతకాల పట్టికలో దేశం 71వ స్థానంలో నిలిచింది.

## వన్డేల్లో అరుదైన రికార్డ్ బ్రేక్ చేసిన ఐర్లాండ్ క్రికెటర్

వన్డే, టీ20 సిరీస్‌ల కోసం శ్రీలంక మహిళల జట్టు ఐర్లాండ్‌లో పర్యటించనుంది. మహిళల క్రికెట్‌లో, ఐర్లాండ్ జట్టు శ్రీలంక కంటే బలహీనంగా పరిగణిస్తుంటారు. శ్రీలంక ప్రస్తుత ఆసియా ఛాంపియన్. ఇటీవల చమ్రీ అటపట్టు సారథ్యంలోని టీమిండియా ఆసియాకప్ ఫైనల్లో భారత్‌ను ఓడించింది. అప్పటి నుంచి లంక జట్టు మనోబలం పెరిగింది. అయితే, ఈ పర్యటనలో ఐర్లాండ్ గట్టి పోటీ ఇచ్చింది. మొదట టీ20 సిరీస్‌లో 1-1తో సమం చేసి ఇప్పుడు వన్డేల్లోనూ ఓడించింది. వన్డే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ బాల్, బ్యాటింగ్‌తో తుఫాన్ సృష్టించింది. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో, 22 ఏళ్ల ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ శ్రీలంక నుంచి విజయాన్ని కొల్లగొట్టింది. మొదట బంతితో అద్భుతాలు చేసి ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ తన సత్తా చాటింది. టాస్ గెలిచిన ఐర్లాండ్ శ్రీలంక జట్టును ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దీంతో



లంక జట్టు 261 పరుగుల లక్ష్యాన్ని అందుకుంది. ఈ సమయంలో ఓర్లా 8 ఓవర్లు బౌలింగ్ చేసి 25 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టింది. అలాగే, బ్యాటింగ్‌కు దిగిన ఆమె 107 బంతుల్లో అజేయంగా 122 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చి చరిత్ర సృష్టించింది. ఛేజింగ్‌కు దిగిన ఐర్లాండ్ జట్టు 20 పరుగులకే తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత, జట్టు స్కోరు 69పై రెండవ దెబ్బ, 119 వద్ద మూడో దెబ్బ తగిలింది. ఆ తర్వాత ఓర్ల బ్యాటింగ్‌కు వచ్చింది. ఆ తర్వాత, ఐర్లాండ్ వికెట్ మరొక ఎండ్ నుంచి క్రమం తప్పకుండా పడిపోతుంది. ఆమె ఒక ఎండ్ నుంచి పరుగులు చేస్తూ జట్టును విజయ స్థానానికి తీసుకెళ్లింది. చివరి 3 ఓవర్లలో ఐర్లాండ్ 30 పరుగులు చేయాల్సి ఉండగా చేతిలో 3 వికెట్లు మాత్రమే మిగిలాయి. ఆ తర్వాత 2 ఫోర్లు, ఒక సిక్సర్ తో మ్యాచ్‌ను మలుపు తిప్పింది. చివరి ఓవర్ రెండో బంతికి సింగిల్ తీసి మ్యాచ్ గెలిపించింది. ఐర్లాండ్ మహిళల జట్టు తొలిసారిగా వన్డేలో శ్రీలంకను ఓడించింది. ఇది మాత్రమే కాదు, ఐర్లాండ్ జట్టు మొదటిసారి 200 కంటే ఎక్కువ స్కోరును ఛేజ్ చేసింది. ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ తన కెరీర్‌లో తొలి సెంచరీని నమోదు చేసింది. ఇది కాకుండా, ఓర్లా ప్రెండర్‌గ్రాస్ట్ ఛేజింగ్ సమయంలో నంబర్ 4 వద్ద లేదా తర్వాత బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అత్యధిక పరుగులు చేసిన రెండవ మహిళా క్రికెటర్‌గా నిలిచింది.

## రోహిత్ తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభం

### బంగ్లాతో తొలి టెస్టుకు టీమిండియా కీలక నిర్ణయం!!

భారత్-బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్టు మ్యాచ్ చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో సెప్టెంబర్ 19 నుంచి జరగనుంది. భారత జట్టు టర్నింగ్ పిచ్‌ని సిద్ధం చేయగలదు. ఇలాంటి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లు టీమ్ ఇండియా స్పిన్నర్లతో పోటీ పడే అవకాశం ఉంది. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ జట్ల మధ్య స్పిన్ బౌలింగ్ అతిపెద్ద అంశం అవుతుంది. ఇది సిరీస్‌లో కీలకమార్పును స్పష్టం చేస్తుంది. చెన్నై వేదికగా జరగనున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చు. కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ తమ తుపాన్ బ్యాటింగ్‌తో టీమిండియాకు దూకుడు ఆరంభాన్ని అందించగలరు.బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ 3వ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ 4వ స్థానంలో ఉంటాడు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్‌కు 5వ ర్యాంక్‌లో అవకాశం లభించవచ్చు. రిషబ్ పంత్ వికెట్ కీపర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో కూర్చోవలసి ఉంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ ధృవ్ జురెల్‌ను బలవంతంగా త్యాగం చేయవలసి వస్తుంది.బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా జరగనున్న తొలి టెస్టు మ్యాచ్‌లో 6వ నంబర్‌లో బ్యాటింగ్ చేసే బాధ్యతను కేఎల్ రాహుల్‌కి అప్పగించారు. కేఎల్ రాహుల్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, సర్ఫరాజ్ ఖాన్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సర్ఫరాజ్ ఖాన్‌ను పక్కన పెట్టవచ్చు.బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరగబోయే తొలి టెస్టు మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 7వ నంబర్‌లో బ్యాటింగ్‌కు దిగి, బంతితో పాటు బ్యాట్‌తోనూ టీమ్‌ఇండియాకు బలం చేకూర్చాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్‌లకు అవకాశం ఇవ్వవచ్చు. డేంజరస్ స్పిన్ బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ నిష్ణాతులు. అక్షర్ పటేల్ ప్లేయింగ్ 11 నుంచి తప్పుకోవాల్సి రావొచ్చు.బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరగనున్న తొలి టెస్టు మ్యాచ్‌లో మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్‌లు ఫాస్ట్ బౌలర్లుగా టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకున్నారు. ఫాస్ట్ బౌలర్లు ఆకాష్ దీప్, ఖలీల్ అహ్మద్, అర్ష్‌దీప్ సింగ్ (జట్టులో ఎంపికైతే) ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం పొందలేరు.

బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11..

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్.

## రిటైర్మెంట్ పై వినేశ్ ఫోగాట్ యూటర్న్..!

వినేష్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ఒక అడుగు దూరంలో పోయింది. ఫైనల్‌కు ముందు 100 గ్రాములు ఎక్కువ బరువు కలిగి ఉండటం వల్ల ఆమెపై అనర్హత వేటు వేశారు. దీంతో.. వినేశ్ ఫైనల్ ఆడలేకపోయింది. ఫైనల్ కు ముందు రోజు రాత్రి బరువు తగ్గేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండాపోయింది. బరువు తగ్గేందు కోసం రక్తం తీశారు. జుట్టు కత్తిరించారు. చాలా గంటలు వ్యాయామం చేసింది. అయినప్పటికీ.. 100 గ్రాములు ఎక్కువగానే ఉంది. దీంతో.. ఒలింపిక్స్‌లో పతకం సాధించాలనే తన కల చెదిరిపోయిన తర్వాత వినేశ్ రిటైర్మెంట్ ప్రకటించింది.



అయితే.. తాజాగా వినేశ్ ఫోగట్ తన రిటైర్మెంట్ పై శుభవార్త చెప్పింది. తన ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, శుక్రవారం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేసింది. రెజ్లింగ్‌లో పునరాగమనం చేయబోతున్నట్లు ఒక హింట్ ఇచ్చింది. 2032 వరకు ఆడాలనుకున్నట్లు వినేశ్ చెప్పింది. వినేష్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో "నా టీమ్‌కి, నా తోటి భారతీయులకు మరియు నా కుటుంబానికి, మేము పని చేస్తున్న, సాధించాలనుకున్న లక్ష్యం అసంపూర్తిగా మిగిలిపోయినట్లు అనిపిస్తుంది. ఎప్పటికీ ఇలా జరగదు. అన్ని విషయాలు ఎప్పుడు ఒకేలా ఉండకపోవచ్చు. నేను 2032 వరకు ఆడగలుగుతాను, నాలో పోరాటం, కుస్తీ ఎప్పుడూ ఉంటుంది." అని పోస్ట్ లో పేర్కొంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).